నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1 యాదాద్రిభువనగిరి
బుధవారం 19 జులై 2023

ఐఏఎస్ ర్యాంకర్ ఉమాహారతికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ నివాసి నారాయణపేట జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న నూకల వెంకటేశ్వర్లు కూతురు ఉమాహారతి ఇటీవల వచ్చిన ఐఏఎస్ ఫలితాల్లో మూడో ర్యాంక్ సాధించినందుకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి,టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఎరగని నాగన్నగౌడ్ ఆమెను స్వగృహంలో సన్మానించడంతో పాటు అభినందించారు.ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధనకై కష్టపడి చదివినట్టయితే ఫలితం పొందొచ్చన్నారు. దానికి ఉదాహరణ ఉమా హారతి అన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాది నారపరాజు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము,యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం అంజి తదితరులు పాల్గొన్నారు.

షీటీమ్, సైబర్‌నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్‌చార్జి, డీఎస్పీ నాగభూషణం, ఎస్ఐ వెంకన్నల సహకారంతో మండల కేంద్రంలోని కేజీబీవీలో షీ టీమ్, సైబర్ నేరాలు, మహిళలు, పిల్లలభద్రత అనే అంశాలపై పోలీస్ కళాబృందం ద్వారా మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం ద్వారా సైబర్‌నేరాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడువ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆటాపాటల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ జాఫర్,కేజీబీవీ ప్రత్యేక అధికారి ఆసియా, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, సైదులు, లింగయ్య, మౌనిక,కిరణ్మయి, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు

- జిల్లాలో ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- వాడవాడలా అన్నదానాలు, రక్తదానాలు, కేకులు కట్ చేయడం నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు
- ఫ్లెక్సీలతో రెపరెపలాడిన జిల్లాకేంద్రం



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ శాఖ మంత్రిగుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లాలో వాడవాడలా ఘనంగా జరిగాయి.మంగళవారం జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల సంబురాలు జరుపుకున్నారు.జిల్లాకేంద్రంలో పలు ప్రాంతాలన్ని గులాబీమయంగా మారాయి.ప్రధానంగా మంత్రి క్యాంప్ ఆఫీసు వద్ద పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సందడి చేశారు.ఇదే క్రమంలో తెల్లవారుజాము నుండే పార్టీ నాయకులు ,అభిమానులు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసి మంత్రి నిండు నూరేళ్ల జీవించాలని వేడుకున్నారు.అదే విధంగా జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయం, పార్టీ కార్యాలయం, కోర్టు సమీపంలో...ఇంకా పలు ప్రాంతాల్లో భారీ కేకును ఏర్పాటు చేసి ప్రజల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పలువురు అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా దేవాలయాల వద్ద అన్నదానం పలు ప్రాంతాలలో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఇది కాక వార్డుల వారీగా ప్రతి కూడళ్ళలో కేక్‌లు కట్ చేశారు.ఇదిగాక జగదిశన్న కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ఆయా వార్డుల్లో బహుమతులు ప్రదానం చేశారు.అదేవిధంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలతో కలిసిమెలిసి వేడుకలు జరుపుకున్నారు.కళాశాలలో, పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు పలువురు పేదలకు వస్త్రదానం చేశారు.ఒకరకంగా జిల్లా కేంద్రం మంత్రి జన్మదినంతో సందడి సందడిగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి జగదీశ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ప్రతి ఒక్కరు తెలిపే విధంగా జిల్లా కేంద్రంలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలోనే పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, వివిధ సంఘాలు, పలు పార్టీలకు చెందిన నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మంత్రి జగదీశ్‌రెడ్డికి బొకేలు,పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ప్రతిఒక్కరూ మంత్రితో సెల్ఫీ దిగి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.





కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలి

- లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షులు మల్లిఖార్జున్



నవతెలంగాణ -యాదగిరి గుట్ట

కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన మండలి సభ్యులు, సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షులు మల్లికార్జున్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని మున్నురుకాపు సంఘం భవనంలో జరుగుతున్న సీఐటీయూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయకుండా పరోక్షంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి పోరాడి భారత కార్మిక వర్గం సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి,కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ మినిమమ్ వేజ్ రోజులు రూ.178 ఉంటే సరిపోతుందని చెప్తుందని, రోజు రోజుకు ధరలు ఆకాశాన్నంటుతున్నాయని డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా ప్రకారం ప్రతిరోజు 2700 కేలరీలు ప్రతి ఒక్కరూ తినాలని అలా కొనుగోలు చేసి తినాలంటే ప్రతి కార్మికుని వేతనం 40 వేలు ఇవ్వాల్సివుంటదన్నారు. ప్రభుత్వం చేసిన లెక్కల ప్రకారం అయిన కనీస వేతనం 26 వేలు కూడా అమలుకావడం లేదన్నారు.కార్మిక హక్కుల కోసం రానున్న రోజులలో మరిన్ని పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం వ్యవహరించగా ,క్లాసుల ప్రారంభానికి ముందు గా సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు దాసరి పాండు ఆవిష్కరించగా, ఈ శిక్షణా తరగతులలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, తుర్కపల్లి సురేందర్,గోరిగే సోములు సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, సబ్బురు సత్యనారాయణ, గడ్డం ఈశ్వర్,ప్రీమియర్ యూనియన్ సెక్రెటరీ పుప్పాల గణేష్, జిల్లా నాయకులు పొట్ట యాదమ్మ, బందేల బిక్షం,పోతరాజు జహంగీర్, మంచాల మధు, రాదరపు మల్లేష్, వరలక్ష్మిలత,వెంకటేశ్, కంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాల ధరలు ఆకాశాన్నింటితే వాటిని నియంత్రించడం తో పాటు ప్రభుత్వపరంగా విక్రయిస్తూ ప్రజలను ఆదుకోవాలి. ఇందుకు ధరల పర్యవేక్షణ కమిటీ ఉన్న ప్రస్తుతం ఆ ఊసే లేదు.. జిల్లాలో పనితీరు అంతంతే.. ఇది ఉందనే విషయం అధికారులే మర్చిపోయారు. బయటి మార్కెట్లో బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈ నేపథ్యంలో కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించి ధరల నియంత్రణపై దృష్టి సారించాల్సి ఉన్న చర్యలు శూన్యమయ్యాయి.

పత్తాలేని... ధరల పర్యవేక్షణ కమిటీ

- నిత్యావసరాల రేట్లు పెరుగుతున్న పట్టింపు లేదు
- కమిటీని మరిచిన అధికారులు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ప్రస్తుతం మార్కెట్లో ధరలు విపరీతంగా ఉన్నాయి. కిలో టమాట 130 కి పై మాటే ఉంది. ఏ కూరగాయ కొనుగోలు చేసినా కిలో 80 కి పైగానే పలుకుతోంది. దీంతో ప్రజలు వీటిని కొనేందుకు జంకుతున్నారు. కర్నూలు సోనా క్వింటా బియ్యం రూ.4800 నుండి 5200 వరకు విక్రయిస్తున్నారు. బియ్యం నాణ్యతను బట్టి వ్యాపారులు ధర అమాంతం పెంచేస్తున్నారు. ఈ ధరలు గత కొంతకాలంగా పెరుగుతూనే ఉన్నాయి. అయితే బియ్యం ధరలను మాత్రం వ్యాపారులు నెలకు ఒకసారి పెంచడం గమనార్హం. మే నెలలో క్వింటా బీపీటీ ధర 4400 రూపాయలు ఉంది. జూన్ నెలకి వచ్చేసరికి 4800 రూపాయలు, జూలైలో 5200 రూపాయలు ఇలా పెంచుకుంటూ పోతూనే ఉన్నారు. నియంత్రణ లేకపోవడంతో వచ్చే రోజుల్లో మరింత ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. కందిపప్పు ఇతర నిత్యాఅవసరాల ధరలుమండిపోతున్నాయి.



పట్టింపేది..?

నిత్యావసరాల ధరలు ఎక్కువగా ఉన్నాయి. సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ధరల పర్యవేక్షణ కమిటీ గత కొంతకాలంగా సమావేశాలు నిర్వహించలేదు. కమిటీ గూర్చి ఎవరికి పట్టింపు లేకుండా పోయింది. పెరుగుతున్న ధరలను నియంతించడం లేదు. ప్రస్తుత మార్కెట్లో కిలో టమాట ధర సెంచరీ దాటిపోయింది. బీపీటీ బియ్యం క్వింటా ధర 6000 వేలకు చేరువలో ఉంది. ఇంత ఉన్న అధికార యంత్రాంగం మాత్రం దృష్టి సారించకపోవడం విశేషం.

కనిపించని ధరల పట్టిక...

ధరల నియంత్రణ పై అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వ్యాపారులు తమ ఇష్టారీతిగా ధరలు పెంచి నిత్యావసరాల ను విక్రయిస్తున్నారు. నిత్యావసర వస్తువుల షాపుల వద్ద ధరల పట్టికను ఏర్పాటు చేసి రోజువారీగా ధరలను ప్రదర్శించాల్సి ఉండగా ఎక్కడ కూడా ధరల పట్టికలు ఉన్న దాఖలాలు లేవు. షాపు ల వద్ద పట్టికను ఏర్పాటు చేస్తే వినియోగదారులకు సంబంధిత వస్తువుల ధరలు తెలియడంతో పాటు కొనుగోలు చేయడం సులువుగా ఉంటుంది.

పొంతన లేని సమాధానం

ధరల నియంత్రణ కమిటీ పై కొంతమంది అధికారులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, సమావేశాలు నిర్వహించకపోయినప్పటికీ నిర్వహిస్తున్నామని చెప్పడం ఏంటని పలువురు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. గత కొంతకాలంగా సమావేశాలను ఏర్పాటు చేయలేదని స్పష్టం చేస్తున్నారు. ఉత్పత్తి తగ్గడం ఒక భాగమైతే, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల విచ్చలవిడిగా ధరలు పెరుగుతున్నాయని అధికారుల దృష్టి పెడితే కొంతైనా వినియోగదారులకు వెసులుబాటుగా ఉంటుందని పేర్కొంటున్నారు.

కమిటీ చైర్మెన్‌గా అదనపు కలెక్టర్

ధరల పర్యవేక్షణ కమిటీకి అదనపు కలెక్టర్ చైర్మెన్‌గా, జిల్లా పౌరసరఫరాల అధికారి కన్వీనర్ గా, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, ఉద్యానవన శాఖ, పౌరసరఫరాల సంస్థ డిఎం, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అధికారులతో పాటు నిత్యావసర సరుకులతో సంబంధం ఉన్న అధికారులు సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ప్రతినెల సమావేశం కావాలి. ప్రస్తుతం ఉన్న ధరలు విక్రయాలపై చర్చించాలి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి సరుకుల అమ్మితే చర్యలు తీసుకోవాలి. ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటే ప్రభుత్వపరంగా కేంద్రం ఏర్పాటు చేయించి ప్రజలకు సరుకులను విక్రయించేలా చూడాలి.

సమావేశం నిర్వహిస్తాం..

జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు



ప్రతినెల ఏదో ఒక సమయంలో సమావేశాలు నిర్వహిస్తున్నాం. కొన్నిసార్లు ట్రేడర్స్‌తో సమావేశాలను ఏర్పాటు చేసి ధరలపై చర్చిస్తున్నాం. మరి కొన్నిసార్లు ట్రేడర్స్‌తో పాటు వినియోగదారులను పిలిపించి సమావేశాలను నిర్వహిస్తున్నాం. విషయాన్ని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసేలా చూస్తాం.ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం



ప్రత్యామ్నాయ పంటలతో ఆదాయం పొందొచ్చు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు, పామాయిల్ తోటల ఏర్పటు తో మంచి ఆదాయం పొంద వచ్చునని నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌నాగండ్ల శ్రీధర్ అన్నారు.స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రైతుల అభివృద్దే ప్రధానలక్ష్యంగా పని చేయాలని డైరెక్టర్స్‌ను కోరారు. ఆరుతడి పంటలకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన వారు అగ్రికల్చర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం పామాయిల్ తోటలు ఏర్పాటు చేసే వారికి సబ్సిడీ అందిస్తుందని,ఎస్టీ రైతులకు ఒక ఎకరం పామాయిల్ తోట ఏర్పాటుకు 100శాతం సబ్సిడీతో రూ.45 వేలు ఇస్తుందన్నారు.ఎస్సీ రైతులకు 90శాతం సబ్సిడీతో బీసీ రైతులకు 80శాతం సబ్సిడీతో,ఓసీ రైతులకు 70 శాతం సబ్సిడీ అందిస్తుందని,కావాల్సిన వారు సంప్రదించాలన్నారు.పాలకీడు మండలం బొత్తలపాలెంలో రైతు దాతగా అందించిన ఒక ఎకరం స్థలంలో 5,000 మెట్రిక్ టన్నుల గోడౌన్ ఏర్పాటుకు ప్రపోజల్ పంపినట్లు తెలిపారు.మార్కెట్‌కు ఆదాయం పెంచుకునేందుకు రోడ్డు పక్కన ఉన్న స్థలంలో 6 వాణిజ్య దుకాణాల ఏర్పాటుకు ప్రపోజల్ పంపినట్టు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో చిల్లెపల్లి చెక్‌పోస్ట్ తొలగించినందున కొత్త చెక్‌పోస్టు కట్టుకునేందుకు ప్రపోజల్ పంపామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ సోమవారం మురళి, డైరెక్టర్స్ నాగార్జున, బానోతుబాలు, మహమ్మద్ రఫీక్, పాపయ్య, నూకలరాంరెడ్డి, అందే లక్ష్మీనారాయణ, జాన్‌రెడ్డి సైదులు, గంట జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

శిక్షణా కార్యక్రమాలను ఓటర్ నమోదు అధికారులు, సహాయ ఓటర్ నమోదు అధికారులు, బీఎల్ఓలు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ఈఆర్వో లు, ఏఈఆర్ వో లు, మాస్టర్ ట్రైనర్లకు ఉదయం, మధ్యాహ్నం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాపూరిత వాతావరణంలో నిర్వహించాలంటే తప్పులు లేని, పారదర్శక ఓటరు జాబితాను రూపొందించాలని అన్నారు. ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ ఆఫీసర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. బి ఎల్ ఓ లు ఓటరు జాబితా సవరణకు ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటర్ ను ఓటర్ జాబితా లో నమోదు చేయాలని సూచించారు.ఈ నెల 19 నుంచి 21 వరకు బీఎల్ఓ లకు, బీఎల్ ఓ సూపర్‌వైజర్ లకు మండల స్థాయిలో శిక్షణనిస్తారని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను వివరించారు. .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే.శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు ప్రత్యేక తర్ఫీదు అందించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో బీఎల్‌ఓలు ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్నికల విధివిధానాలపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌తో నియోజక వర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌కు ఒక్క రోజు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ మోహన్‌రావుతో కలిసి మాట్లాడారు.జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటరుజాబితా తయారీలో బీఎల్ఓల పాత్రకీలకమైందన్నారు.జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉన్న 1168 మంది బీఎల్‌ఓలకు ఈ నెల 19 నుండి 25 వరకు ఓటరు జాబితా తయారి, మార్పులు, చేర్పులు అలాగే మరణించిన వారు, వలస వెళ్లిన వారి ఓట్లను పరిశీలించి తుది సమాచారం అందించుటలో కీలకపాత్ర పోషించే విదంగా శిక్షణా తరగతులు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ టి.సాయిగౌడ్, ఆర్.ఆమిన్‌సింగ్, ఎన్నికల సిబ్బంది,ఏఎల్ఎంటీలు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గత మార్చి నెల వరకు 1269.60 కోట్లు వ్యవసాయ పంట రుణాలు అందజేశామన్నారు. వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలుగా 1243.31కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి 2512.91 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చామన్నారు. సూక్ష్మ రుణాల కింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 401.25 కోట్లు ఇచ్చినట్టు తెలిపారు., విద్యా రుణాలుగా 10.40 కోట్లు, గృహ రుణాలుగా 53.28 కోట్లు ఇచ్చామన్నారు. ప్రాధాన్యతా రంగాలకు 37.09 కోట్లు ఇచ్చినట్టు తెలిపారు. జిల్లాలో 12747 మహిళా సంఘాలకు 495.20 కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, దీనిలో ఇప్పటి వరకు 12747 సంఘాలకు గాను 495.20 కోట్లు అందించి 84.48 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. జిల్లాలో 2699 వీధి వ్యాపారులకు 19 కోట్లా 36 లక్షల రుణ సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. నాబార్డు ద్వారా రాబోయే 2023-24 సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. జిల్లాలో 3707.95 కోట్ల ఋణ లక్ష్యంగా నాబార్డు నిర్ణయించిందనీ, వ్యవసాయరంగానికి 2236.56 కోట్లు, సూక్ష్మ రుణ ప్రణాళికకు 169.01 కోట్లు, విద్యారంగానికి 25 కోట్లు, గృహ నిర్మాణానికి 116 కోట్లు, ఇతర మౌలిక వసతులకు 21 కోట్లు, సోలార్ ఎనర్జీ సంబంధించి 15 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ అధికారి కె శ్రీరామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆర్బీఐ లీడ్ జిల్లా అధికారి విభవ్ వ్యాస్, నాబార్డు డిడిఎం వినయ్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టరు రమేశ్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

నవతెలంగాణ- కేతపల్లి



రైతు సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు మూసి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడంతో మూసే అయకట్టు రైతులకు సాగుకు కోసం కుడి ఎడమ కాలువలకు మంగళవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్తు, రైతుబంధు రైతు బీమా మిషన్ కాకతీయ వంటి అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తూ దేశం లో మన రాష్ట్రం ఆదర్శంగా ఉండేవిధంగా తీర్చిదిద్దారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత డిఇ లు బద్రు, చంద్రశేఖర్ లు ఏ ఇ లు ఉదయ్ కుమార్ మమత స్వప్నలు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

- జెడ్పీచైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం అని జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉచిత కరెంట్ సరఫరాపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం నార్కట్ పల్లి క్లస్టర్ రైతు వేదికలో రైతులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయం ఆగమాగం ఉండగా నేడు తెలంగాణలో వ్యవసాయం పండుగ గా మారిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు. పాల్గొన్నారు. ముందుగా రైతు వేదికకు ముస్తాబు చేసిన టా క్టర్ ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నాయకులను కూర్చోబెట్టుకుని స్వయంగా నడుపుకుంటూ రైతులతో కలిసి వెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని అజ్మాపురం గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది.గుడిపల్లి ఎస్సై ఎ.రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ..వద్దిపట్ల గ్రామానికి చెందిన ఆటో కొండ మల్లేపల్లి నుండి వస్తుండగా అజ్మాపురం గ్రామ సమీపంలో ఆటో డ్రైవర్ తప్పిదం వల్ల ఆటో ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న అజ్మాపురం గ్రామానికి చెందిన మంగలి పల్లి మంగమ్మ(55) కొట్టాల గడ్డ తండాకు చెందిన జటావత్ గాస్య65) అక్కడికక్కడే మృతిచెందగా మిగతా వారికి స్వల్ప గాయాలు కాగా వారిని ప్రథమ చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.మృతదేహాలను పంచనామా నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం పట్టణంలో గల స్థానిక బీఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మండల కమిటీ అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చికిలంమెట్ల అశోక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడుస్తున్నా నాయీ బ్రాహ్మణుల బతుకులు మాత్రం మారలేదన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న మునుగోటి లింగయ్య , చిక్కిలం మెట్ల సైదులు, అమ్మ రోజు శ్రీరాములు, మదన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి కోమటిరెడ్డి అండ..

- జెడ్పీహెచ్ఎస్‌లో 60 వేలతో వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు
- మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయులకు సన్మానం

నవ తెలంగాణ -నార్కట్ పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో 60 వేల రూపాయలతో మంచినీటి శుద్ధి ప్లాంట్ రిపేర్ చేయించి 200 మంది విద్యార్థుల కు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆ పాఠశాలలో .మంచినీటి శుద్ధి ప్లాంట్ రిపేర్ చేయించి తిరిగి అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఓ ప్లాంట్ రిపేర్ కావడంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దానికి సుమారుగా 50,000రూపాయలు ఖర్చు అవుతుండడంతో ప్రధానోపాధ్యాయుడు ఓరుగంటి శ్రీనివాస్ తనకు తెలియజేయడంతో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో ఆయన. తక్షణమే స్పందించి 60,000రూపాయలను పంపించి రిపేర్ చేయించారన్నారు. అనంతరం పదో తరగతిలో 100శాతం ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ వెల్లంల గోపాల్ రెడ్డి, వార్డు మెంబర్లు సోమనబోయిన యాదయ్య, చెరువల్లి రఘుపతి, శిరసనవాడ వెంకన్న, పల్లె నరేందర్ రెడ్డి, మోదుగ శేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి (గడ్డం),చిరుమర్తి అశోక్, మేడి గోపాల్ ,కొంపెల్లి సైదులు, బొడిగె స్వామి, బింగి శ్రీను, వెల్లంల నర్సిరెడ్డి, చిరుమర్తి ఉపేందర్, సోమనబోయిన లక్ష్మణ్, చాడ రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



స్వీపర్లకు కనీస వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట జరుగుతున్న స్వీపర్ల రిలే నిరాహార దీక్ష శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 50 ఏండ్లుగా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న స్వీపర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ధరల్లో 1632 రూపాయలు, 4000 రూపాయలు వేతనాలు చెల్లించడం సిగ్గుచేటు అని విమర్శించారు. అనేక పాఠశాలలో కాళీ పోస్టులు ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ కనగల్ నల్లగొండ మండల కన్వీనర్లు కానుగు లింగస్వామి, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ, పోతేపాక వినోద్ కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. దీక్ష శిబిరంలో స్వీపర్లు చాంద్ పాషా, సోమలింగమ్మ జంజరాల మణెమ్మ జే కృష్ణయ్య, ఎండి. ఎజాజ్, టి. స్వామి, పగిళ్ల వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



సాగర్‌కమలా నెహ్రూ ఆస్పత్రిలో దారుణం

- సహజ ప్రసవం అవుతుందేమోనని నిరీక్షణ
- చిన్నారి మృతి

నవతెలంగాణ-పెద్దవూర

పురిటి నొప్పులతో గర్భిణీ ఆస్పత్రికి వస్తే వైద్యులు సహజ ప్రసవం అవుతుందేనని చాలా సేపు నిరీక్షించారు.ఈ నిర్లక్ష్యమే ఆమె పుట్టిన బిడ్డ ప్రాణాలను తీసింది.ఈ ఘటన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని కమల నెహ్రూ ప్రభుత్వ హాస్పిటల్‌లో మంగళవారం ఈ దారుణం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వింధ్య అనే మహిళ పురిటినొప్పులతో ప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రికి వచ్చింది.పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు.ఆపరేషన్ చేస్తున్న క్రమంలో కడుపులో ఉన్న బేబీకి పల్స్ రేట్ పడిపోవడంతో అయోమయానికి గురయ్యారు డాక్టర్లు. వెంటనే మరో హాస్పిటల్ రిఫర్ చేయడంతో హుటాహుటిన బంధువులు నల్గొండ హాస్పిటల్‌కు పేషెంట్‌ను అంబులెన్స్‌లో తరలించారు.అక్కడ డెలివరీ చేయగా శిశువు మృతి చెందింది. కానీ తల్లి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించారు.దీంతో బంధువులు డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా బేబీ మృతి చెందిందని ఆరోపిస్తూ నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ ఆస్పత్రి ఎదుట బేబీ మృతి కారణమైన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని, అలాగే తమకు న్యాయం చేయాలని హాస్పిటల్ ముందు బేబీ డెడ్‌బాడీతో కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి వచ్చి నచ్చచెప్పడంతో ధర్నా విరమించారు.



వికలాంగులకు 6వేల పింఛన్ ఇవ్వాలి

- రిజర్వేషన్లను ఏడు శాతానికి పెంచాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

వికలాంగుల పెన్షన్ ని 6 వేలకు పెంచాలని, ప్రతి వికలాంగులకి గృహ నిర్మాణం కల్పించాలని ఎమ్మార్పీఎస్ , విహెచ్పిఎస్ , ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్ 6వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేద వికలాంగులకు గృహ నిర్మాణం చేయించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు గోపాలరావు, తెలంగాణ అధ్యక్షులు గడ్డం ఖాసీం, నల్గొండ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య యాదవ్, జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాత నాయుడు, జాతీయ నాయకులు అందే రాంబాబు, తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన వికలాంగులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- పోటీ కార్మికులను తెస్తే ఊరుకునేది లేదు
- 21న కలెక్టరేట్ ముట్టడి
- సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ నిరవధిక సమ్మెలో భాగంగా 13వ రోజు కెపిఎం జూనియర్ కళాశాల నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి ఎవరూ లేనందున గోడకు వినతిపత్రం అంటించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం 13 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పోటీ కార్మికులను తీసుకువచ్చి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని కుట్రను తిప్పికొడతామని హెచ్చరించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నేరుగా కార్మికుల ఖాతాలలో వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ సమ్మె న్యాయసమతమైనదని తమ డిమాండ్ల సాధన కోసం దశలవారీగా వివిధ రూపాలలో ఆందోళన నిర్వహించిన ప్రభుత్వం స్పందించని పక్షంలో తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. కేటగిరి వారిగా పనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్, యూనియన్ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, నలగొండ, తిప్పర్తి ,కనగల్లు మండల అధ్యక్ష కార్య దర్శులు కాషమల్ల రాములు, కంచర్ల జానయ్య, జిల్లా విజయ, కొంగల నరసింహ, పాలడుగు చంద్రయ్య పోలె నాగమణి, బక్కతోళ్ళ రేణుక, దున్న అనిల్, చింతకింది భద్రయ్య, దాసరి కిరణ్, ముర్సు మంజుల, శ్రీనివాసరెడ్డి, కందుల రమేష్ ,వెంకన్న నరసింహ అంజమ్మ మత్తయ్య వాణి, సమీనా, సైదులు తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి
జేఏసీ జిల్లా చైర్మెన్ సిహెచ్ లక్ష్మీనారాయణ.

మునుగోడు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనం అమలుకై సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ సిహెచ్.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళ వారం జేఏసీ ఆధ్వర్యంలో గత 13 రోజులుగా జరుగుతున్న నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు వెంటనే కనీస వేతనం19 వేలు అమలు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శి గా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 21న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు , ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, నాయకులు యాసరాని శ్రీనివాస్,జీపీ యూనియన్ జిల్లా ఏర్పుల సైదులు,రెడ్డి మల్ల యాదగిరి వట్టిపల్లి హనుమంత్ నాంపల్లి నరేష్, చంద్రకాంత్, పి,నరసింహ,ఎర్ర అరుణ, పెద్దమ్మ,అండాలు, ఎరగోని లింగయ్య యాదవ్, తదితరులు ఉ

నకిరేకల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ



జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు అధ్యక్షులు జరిగిన ఈ ధర్నాను ఉద్దేశించి ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, ఆదిమల్ల సుధీర్, శ్రీశైలం, వెంకటరెడ్డి, అలివేలు. సైదులు, కోటయ్య యాదమ్మ, నరుకుడు బిందెల నరసింహ, ఎల్లయ్య, వలిగొండ లింగయ్య, మహంకాళి బాలమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పాలి



- ఎమ్మెల్యే నల్లమోతుభాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అవసరం లేదని కేవలం మూడు గంటలు మాత్రమే సరిపోతుందని అని ఎద్దేవా చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని పొట్లపల్లి గ్రామంలో గల రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అది గుర్తించిన సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో రైతులకు బాధలు ఉండవద్దని అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఇది ఓర్వలేని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని తన అక్కసును వెలగక్కారని తెలిపారు.ఇప్పటికైనా ఆయన బుద్ధి తెచ్చుకొని తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని,లేనట్టయితే ఎక్కడా తిరగనియ్యబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిలా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ధనావత్ చిట్టిబాబునాయక్, వైస్ఎంపీపీ అమరావతి సైదులు, మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు తిరుపతమ్మ భిక్షంగౌడ్, రైతు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, నాయకులు ఆదిరెడ్డి, వెలిశెట్టి రామకృష్ణ, యాదగిరి, భిక్షానాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీపై అవిశ్వాసం పెట్టాలని వినతి

నవతెలంగాణ - చండూర్

చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ 9 మంది ఎంపీటీసీ సభ్యులు మంగళవారం నల్గొండ ఆర్డీవో ఎన్. రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ నాలుగేండ్లుగా మండలంలో ఎంపీపీ వల్ల ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య, చెరుపల్లి భాస్కర్,అవ్వారి గీతా శ్రీనివాస్, పల్లె వెంకన్న, చేపూరి యాదయ్య నాతాల వనజ, పేందోటి టి వెంకటమ్మ కావలి మంగమ్మతిప్పర్తి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు

- ధర్వేశిపురం ఆలయంలో ప్రత్యేక పూజలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం
- వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి 59వ పుట్టినరోజు వేడుకలను ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ నల్గొండ పట్టణ మాజీ అధ్యక్షులు పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ మండలాలలోనూ ఆర్కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. తిప్పర్తి, కనగల్, మాడుగులపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. మొదటగా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో మంత్రి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా 101 కొబ్బరికాయలను



కొట్టారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, రోగుల బంధువులకు అల్పాహారాన్ని అందించారు. అనంతరం కేకును కట్ చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో ఉన్న సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ఉమ్మడి నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరసలో నిలిపారని పేర్కొన్నారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రానున్న రోజుల్లోఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ 20 వ వార్డు, 8వ వార్డు అధ్యక్షులు జక్కల సత్తయ్య యాదవ్, బొద్దున స్వామి, లకడ పురం వెంకన్న, బొద్దుపల్లి రవి, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, బోయినపల్లి ఎంపీటీసీ యారెడ్ల సరస్వతి సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కనగల్లు మండలం ఉపాధ్యక్షులు గినే శంకర్ రావు, మండల ప్రచార కార్యదర్శి మండలి పరమేష్ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు అరేకంటి నాగరాజు, జినుకుంట్ల రాములు, జినుకుంట్ల జయశంకర్, మామిడాల సత్యం, శేకర్, రాజు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఆర్ కె ఎస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి



- యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం 2020, ఉద్యోగుల పెన్షన్ సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్య, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన బైక్ యాత్రను ప్రారంభించి, ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయాల్లో కరపత్రాల పంపిణీ చేసి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం 2020 విద్యలో కేంద్రీకరణ వ్యాపారీకరణ కాషాయకరణను పెంచి పోషించే విధంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు . ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ఏడు లక్షల పెంచాలని పొదుపు మొత్తాలపై ఇచ్చే రైతుని రూ. 3 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు ఎస్.భాను ప్రకాష్ ప్రధాన కార్యదర్శి కే.వెంకన్న, ఏ.ధర్మయ్య, సిహెచ్ పురుషోత్తం, ఎం రవి, ఎం.నాగబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ కల్పించే వరకు పోరాటం

- మిర్యాలగూడకు చేరిన పాత పెన్షన్ సాధన సంకల్ప్ రథయాత్ర
- రథయాత్రకు ఘన స్వాగతం.. ద్విచక్ర వాహనాల ర్యాలీ
- ఆగస్టు 12న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

మిర్యాలగూడ:పాత పెన్షన్ కల్పించే వరకు పోరాటం ఆగదని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గంగాపురం సీత ప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి ఈడిగి నరేష్ గౌడ్ అన్నారు. "అభీ నహీ తో కభీ నహీ" అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) ఆధ్వర్యంలో జులై 16న జోగులాంబ గద్వాల జిల్లాలో మొదలైన పాత పెన్షన్ సాధన సంకల్ప్ యాత్ర మంగళవారం మిర్యాలగూడ కు చేరుకుంది. సంకల్ప రథయాత్రకు సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలం వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ సామాజిక భద్రత కలిగిన పాత పెన్షన్ కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. గాంగేయ మార్గంలో సాగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సంకల్పయాత్ర యాదాద్రిలో ఈ నెల 31న ముగుస్తుందన్నారు. ఆగస్టు 12న చలో హైదరాబాద్ నిర్వహించాలని సంకల్పించామని, హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేందర్ గౌడ్, నాగవెల్లి ఉపేందర్, పంకజ్ రెడ్డి, సురేందర్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, శ్రీనివాస్, విజయ్, నరేందర్, హాఫిజ్, భూలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు సన్మానం

- ఎమ్మెల్యే టికెట్ ఉద్యమకారులకు కేటాయించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చాడ కిషన్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎఫ్ సి ఐ మినీ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాలా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ముందు చూపు ఆలోచనతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి సారధ్యంలో సాగునీటి రంగంలో జిల్లా సస్యశ్యామలం అయింది అన్నారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పేర్కొన్నారు. నల్లగొండలో ఉద్యమకారులకు గుర్తింపు లేదని తగిన గుర్తింపును ఇవ్వాలని కోరారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారు పోస్టర్లపై వేరే పోస్టర్లు అతికించడాని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు. ఏది ఏమైనా కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తామని స్పష్టంచేశారు. ఈసారి నల్లగొండ ఎమ్మెల్యే టికెట్ ను ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, నారాయణ బిక్షం యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బక్కయ్య, ముస్తఫా, పోలే వెంకటాద్రి, సుధాకర్ రెడ్డి, లతీఫ్, వెంకటాచారి, చంద్రారెడ్డి, ముక్కామల వెంకన్న యాదవ్, చల్ల కోటేష్ యాదవ్, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవి, మండల పరమేష్, విజయ్, మారయ్య, జిల్లా పల్లి ఇంద్ర, జాల నగేష్, లింగయ్య గౌడ్, మహేష్ గౌడ్, సైదులు, కంచర్ల శ్రావణ్ గౌడ్, కొండాపురం అరుణ్, ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మద్దిరాల



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలోమంగళవారం ఉదయం చోటుచేసుకుంది.ఎస్సై రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన నెల్లుట్ల సోమయ్య(57) రోజు మాదిరిగానే వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వ్యవసాయ మోటార్ వద్దకు వెళ్లి మోటారు పెట్టే సమయంలో కరెంట్ స్తంభం నుండి వచ్చే సర్వీస్ వైర్ తగిలి ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియాస్పత్రికి తరలించారు.మృతుని భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

భిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-నూతనకల్



గ్రామ పంచాయతీ కార్మికులు కనీస వేతనం కోరుతూ నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలో దుకాణదారుల నుండి భిక్షాటన చేశారు.తమకు నిత్యావసర సరుకులు కొనడానికి కూడా ఆర్థిక ఇబ్బందుల అవుతున్నాయని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజాసేవే లక్ష్యంగా మంత్రి కృషి

బహుమతులు అందజేసిన అబ్దుల్ రహీం (పిల్లు)

నిత్యం ప్రజాసేవ లక్ష్యంగా, చేసుకుని జిల్లా సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నిండునూరేళ్ల జీవించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు,21వ అధ్యక్షులు అబ్దుల్ రహీం (పిల్లు) అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక 21 వ వార్డులో కేక్ కట్ చేసి జీజేఆర్ కప్‌క్రీడల విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలనలో నిరాదరణకు గురైన జిల్లా కేంద్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు.జిల్లా కేంద్రం ఏర్పాటుతో నేడు విద్య, వైద్యం, వ్యాపారరంగాల్లో పురోగతి సాధించిందన్నారు.తెలుగు రాష్ట్రాలకు మధ్యలో ఉన్న సూర్యాపేట పట్టణం మంత్రి జగదీశ్‌రెడ్డి కృషితో వ్యాపార వాణిజ్య కేంద్రంగా ఆవిర్భవించిందని గుర్తు చేశారు.సూర్యాపేట ప్రాంతం తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే గా గెలిపించి ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి



సూర్యాపేటలో...

చేశారు.మంత్రి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

హెల్తీపై హాస్పిటల్ ఉచిత ఆరోగ్యశిబిరం

హెల్త్ శిబిరంలో 485 మందికి పరీక్షలు

మంత్రి జన్మదినం సందర్భంగా ఉచిత పరీక్షలు

హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మతకాల చలపతిరావు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా ఉచిత ఆరోగ్యశిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆహాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మతకాల చలపతిరావు తెలిపారు.మంగళవారం స్థానిక జమ్మిగడ్డలోని హెల్తీపై హాస్పిటల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మతకాలచలపతిరావు భార్య శైలజ ప్రారంభించారు.ఈ హెల్త్ శిబిరంలో 485 మంది పట్టణ, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూ.3 వేల ఖరీదు గల ఎముకల సాంద్రత పరీక్ష నూట యాభై రెండుమందికి ఉచితంగా పరీక్షలు చేసి మెడిసిన్ ఇచ్చారు.స్థానికంగా సదుపాయం లేని అత్యాధునిక, అరుదైన యంత్ర సామగ్రితో పరీక్షలు కావడంతో పేద మధ్య తరగతి వారితో పాటుగా పుర ప్రముఖులు, వివిధ రంగాల్లో ఉన్న వారు సైతం ఎముకలు సాంద్రత పరీక్షలు చేయించుకుని తగు సలహాలు సూచనలు చికిత్సలు పొందడం జరిగిందని చలపతిరావు తెలిపారు.ఈ హెల్త్ క్యాంప్‌లో వివిధ డిపార్ట్మెంట్ డాక్టర్స్ పర్యవేక్షణలో చేపట్టిన ఆరోగ్య శిబిరంలో దీర్ఘకాల వ్యాధులు, నడుము నొప్పి,



సూర్యాపేటలో...

మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూస నొప్పి, నరముల బలహీనత, కిడ్నీకి సంబంధించిన వ్యాధులు,గర్భిణీ స్త్రీల సమస్యలు, షుగర్,బీపీ, ఈసీజీ టెస్టులతో పాటు జ్వరం,బాడీ పెయిన్స్‌కు సంబంధించిన వారికి వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు మెడిసిన్స్ ఐదు రోజులకు సరిపడా ఉచితంగా మెడిసిన్ అందించామన్నారు.

13వవార్డులో మంత్రి జన్మదిన వేడుకలు

బహుమతులను అందజేసిన డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో...

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్,13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక 13వ వార్డ్ గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేసి వార్డు ప్రజలకు బహుమతులను ప్రదానం చేశారు.ఇటీవల నిర్వహించిన జగదీశ్ అన్న కప్ పట్టణ స్థాయి క్రీడోత్సవాలలో విజేతలుగా నిలిచిన వారికి, కోలాట బృందాల మహిళలకు ఆయన బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా,వార్డు అధ్యక్షులు షేక్‌రఫీ, యూత్ అధ్యక్షులు బూర కిరణ్‌గౌడ్,పెద్దబోయిన జానకిరాములుయాదవ్,వార్డు మహిళలు,యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా మంత్రి జగదీశ్‌రెడ్డి

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయల అభివృద్ధి పథంలో జిల్లా అగ్రస్థానంలో దూసుకుపోతుందని, అభివృద్ధికి చిరునామా మంత్రి జగదీశ్‌రెడ్డి అని, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సూర్యాపేటలో...

జిల్లాలో 34 వేల కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టారన్నారు.ప్రధానంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళేశ్వరం జలాలను మంత్రి జిల్లాకు తీసుకొచ్చి జిల్లాలో రెండు పంటలకు సాగునీరందిస్తున్నారని కొనియాడారు.వ్యాపారపరంగా వ్యాపారులు ఎంతో అభివృద్ధి చెంది సంతోషంగా ఉన్నారని తెలిపారు.మున్ముందు మంత్రి ఆధ్వర్యంలో సూర్యాపేట మినీ హైదరాబాద్‌గా మారడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు, మిల్లర్లు కక్కిరేణి చంద్రశేఖర్, బ్రహ్మదేవర సీతయ్య, కాసం జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు,పండ్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

మంత్రి జగదీశ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డికి అమ్మవారి కరుణ కటాక్షం, సూర్యాపేట నియోజకవర్గం పట్టణ ప్రజల ఆశీర్వాదం అండదండలు ఎప్పుడు ఉండాలని కోరారు.ప్రభుత్వ ఆస్పత్రులకు పోవాలంటే భయపడే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే మంచి వైద్యం అందుతుందనే దశకు ప్రభుత్వాస్పత్రిని మార్చిన ఘనత మంత్రికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, చింతలపాటి భరత్ మహజాన్, నిమ్మల స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బైరువెంకన్న, సిరివెళ్ల శబరినాథ్, కరుణశ్రీ, సల్మారాచూరిరమణ, అంజమ్మ,దండు రేణుక,విజయ, మహేశ్వరి, ఢిల్లీ పావని, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మురళీధర్, ఆస్పత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి

సూర్యాపేటరూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో మంత్రి తనయుడు గుంటకండ్ల వేమన్‌రెడ్డి హాజరయ్యారు.ఎంపీటీసీ బంటు నాగమ్మసైదులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి, టపాసులు కాల్చి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడీ భిక్షం,నాయకులు సంకరమద్ది రమణారెడ్డి, కొల్లు నరేష్, రాచకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు మాట్లాడారు.నియోజకవర్గంలో నాటి ఉద్యమ కాలంలో 80 వేలకు పైగా సభ్యత్వాలు చేసి తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కోదాడ



సూర్యాపేటలో...

నియోజకవర్గంలో ఉద్యమకారులకు కనీసగౌరవం దక్కడం లేదనితెలిపారు. మహిళా ప్రజాప్రతినిధులను వివిధ కార్యక్రమాలలో అవమానపరిచే రీతిలో వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీలోని వివిధ కేడర్లో ఉన్న నాయకులు అందరి కృషితోనే విజయం సాధించామని, గెలుపొందిన తర్వాత గర్వంతో స్థానిక ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలపై, నాయకులపై కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులపై జరుగుతున్న పరిస్థితులను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వివరించామని తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు..



కోదాడలో..

ఈ కార్యక్రమంలో నడిగూడెం జెడ్పీటీసీ బాణాల కవిత, మోతె జెడ్పీటీసీ పందిళ్ల పుల్లారావు,అనంతగిరి జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, చిలుకూరి ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, బేతవోలు ఎంపీటీసీ వట్టికూటి ధనమూర్తి, బేతవోలు ఎంపీటీసీ నెమ్మాది సైదుబాబు, నడిగూడెం వైస్‌ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మద్ది పద్మ వెంకట్‌రెడ్డి, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపనేని పద్మ నాగేశ్వరరావు,తీపిరిశెట్టి రాజు, రైతు సమన్వయ సమితి నాయకులు రాయపూడి వెంకటనారాయణ, చలిగంటి లక్ష్మణ్, నాగరాజు,హసన్‌అలీ, పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అట్టహాసంగా నిర్వహించారు.మంత్రి జన్మదినం సందర్భంగా నిర్వహించిన జీజేఆర్ కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.మండలంలోని దోసపహాడ్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామాలలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి సుధాకర్, ఆవుల అంజయ్య,



సూర్యాపేటలో...

జగన్, శ్రీను, వెంకన్న, విద్యాసాగర్, రాము, సత్యనారాయణ, మల్లేష్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల: మండలంలోని చివ్వెంల, అక్కలదేవిగూడెం,పాండ్యానాయక్‌తండా, రాజుతండా, మోదిన్‌పురం, తిమ్మాపురం, వల్లభాపురం, ఉండ్రుగొండ, తిరుమలగిరి,తుల్జారావుపేట, చందుపట్ల, మున్యా నాయక్‌తండా, ఎంజీనగర్‌తండా, సేవాలాల్‌తండాతో పాటు వివిధ గ్రామపంచాయతీలలో స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు.అన్నదానం నిర్వహించారు.తదనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి నామకరణంతో జీజేఆర్ కప్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు విజేతలకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్యాసంజీవ్‌నాయక్, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతునర్సింహారావు, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు పుట్టగురువేందర్, సర్పంచులు భిక్షంనాయక్, బద్రునాయక్, జీడిమెట్ల నాగలక్ష్మి లక్ష్మయ్య, పల్లేటి నాగయ్యశైలజ, దొంగరి కోటేశ్వరరావు,కంచర్ల నిర్మల గోవిందరెడ్డి, జాలమానసజయరాం,భూక్యా



చివ్వెంలలో..

రాజ్యలక్ష్మీనాగునాయక్, బోయిల కృష్ణ, ఎంపీటీసీ సుశీలసాగర్, మిర్యాలగోవిందరెడ్డి పార్వతమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : మండలంలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నెమ్మికల్ దండు మైసమ్మ దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ ఎంపీపీ మర్ల స్వర్ణలత, పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, వైస్‌చైర్మెన్ బొల్లే జానయ్య, మండల అధ్యక్షులు తూడి నర్సింహారావు, మండలకార్యదర్శి బత్తుల ప్రసాద్ పాల్గొన్నారు. ఏపూర్ గ్రామం లో సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో కేక్‌ను కట్ చేశారు.అనంతరం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దామిడి మంజుల గ్రామ శాఖ అధ్యక్షులుబషీర్, బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో..



రైతులకు రుణమాఫీ చేయాల్సిందే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

గత ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, వెంటనే రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో నిర్వహించిన ఆ పార్టీ మండల శిక్షణా తరగతులనుద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి వర్షాకాలం వచ్చి రైతులు కొత్త రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు వడ్డీలకు అప్పులు తెచ్చుకుని పంటలు సాగు చేస్తున్నారన్నారు.మన రాష్ట్రంలో రైతు సమస్యలను పరిష్కరించకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి రూ.వేల కోట్లు ఖర్చు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.స్వామినాథన్ కమిషన్ సూచనలను అమలు చేయాలన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటుధర ఉండాలన్నారు.రైతులు సంతోషంగా ఉన్నప్పుడే దేశం సంతోషంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.యాదగిరిరావు, మండల కార్యదర్శి ఎస్.యాకుబ్, హుస్సేన్,జుట్టుకొండ వెంకటేశ్వర్లు, మీసాల మట్టయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, దోసపాటి భిక్షం, డి.సుధాకర్, పి.లక్ష్మయ్య, యానాల సోమయ్య, మాజీ ఎంపీటీసీ సుశీల, బత్తిని లక్ష్మీనర్సు, పఠాన్, మహబూబ్‌అలీ, ఎస్.బాలయ్య, అస్రార్‌అలియాస్,తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రల పంపిణీ పై అవగాహన

నాగారం: నులిపురుగుల మాత్రలు ప్రతి పిల్లవానికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి చిలుకూరి మణిదీప్ అన్నారు.మంగళవారం నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల మాత్రల పంపిణీ పై ఉపాధ్యాయులకు ఏఎన్‌ఎంలకు,అంగన్‌వాడీ టీచర్లకు, ఆశాలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్‌కిషన్ సూపర్‌వైజర్ వినోద, హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్‌రెడ్డి,ఫార్మాసిస్ట్ శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులు ర్యాలీని అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు

- పోలీసులను ప్రతిఘటించి ర్యాలీలో పాల్గొన్న కార్మికులు
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి అరెస్టు
- నెమ్మాదికి తోపులాటలో స్వల్ప గాయాలు

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం కోసం కొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీని పోలీసులు అడుగడుగునా అడ్డుకొని ఆటంకాలు సృష్టించారు. 13 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీలు నిర్వహించి ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్స్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ





నిర్వహించారు.పోలీసుల ఆటంకాలను ప్రతిఘటిస్తూ కొత్త బస్టాండ్ నుండి జ్యోతిరావుపూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.కార్మికులకు సంఘీభావం తెలియజేయడానికి వచ్చిన కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపిని అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేశారు.గోపితో పాటు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనియాకుల శ్రీనివాసు, జేఏసీ జిల్లా నాయకులు తన్నీరు వెంకన్నలతో పాటు 100 మంది కార్మికులను అరెస్ట్ చేసి సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.కాగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లును ముందస్తు అరెస్టు నేపథ్యంలో జరిగిన తోపులాటలో నెమ్మది స్వల్పంగా గాయపడ్డారు.అనంతరం జ్యోతిరావుపూలే విగ్రహా వద్ద జరిగిన సభలో గోపి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న కార్మికులను అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు.మల్టీపర్పస్ పని విధానంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.విధి నిర్వహణలో భాగంగా కార్మికుడు చనిపోతే ప్రమాదబీమా సౌకర్యం లేక కుటుంబాలు చిన్నాభిన్నామవుతున్నాయని తెలిపారు.పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి కార్మికులకు భరోసా కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.19500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.అరెస్టయిన వారిలో వివిధ మండలాల నుండి వచ్చిన గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కోట రాంబాబు,కోడి ఉప్పలయ్య, కృష్ణ, రాంబాబు, మంగ్య, శంకర్,నాగరాజు, నాగయ్య, ఎల్లమ్మ, నాగమ్మ సరస్వతి, పిచ్చమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోడు సాగుదారులకు పట్టాలివ్వాలని వినతి

నవతెలంగాణ-మఠంపల్లి

ఆటవీహక్కుల చట్ట ప్రకారం పోడు,సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని,రైతులకు రుణమాఫీ చేయాలని మంగళవారం అఖిల పక్షపార్టీల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న 11 లక్షల 50 వేల మంది పోడు సాగుదారులందరికీ పట్టాలిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించి కేవలం 4 లక్షల ఎకరాలకు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,కాంగ్రెస్ నాయకులు మాలోతు సక్రునాయక్,తెలంగాణ జన సమితి మండలాధ్యక్షులు ఎస్.భిక్షంనాయక్, సీపీఐఎంఎల్‌న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి మాలోతుచందర్‌రావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మానోతుబాలునాయక్, బడవతండా సర్పంచ్ గోవిందునాయక్,ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ నాయకులు బానోతు వెంకట్రాంనాయక్, తెలంగాణ రైతుసంఘం నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు,గుగులోతు నాగేశ్వర్‌రావు, బానోతు



రాములు,సక్రు తదితరులు పాల్గొన్నారు.

30 వరకు రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ-మోత్కూరు

నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈనెల 30 వరకు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవచ్చని మోత్కూర్ ఏవో కె.స్వప్న తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 18 వరకు కొత్తగా పట్టాదారుపాసు పుస్తకాలు వచ్చిన వారు, తహసీల్దార్ డిజిటల్ సంతకం పూర్తయి 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, నామినీ ఆధార్ జిరాక్స్ పత్రాలతో సంబంధిత ఏఈవోల వద్ద దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

అండర్ పాస్ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణంలో మంగళవారం రైల్వే గేట్ వద్ద అండర్‌పాస్ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, శ్రీరాములు ,కౌన్సిలర్లు బేతి రాములు,జూకంటి శ్రీకాంత్, పాశికంటి కృష్ణ, బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ సబ్ సెంటర్లకు స్థల పరిశీలన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

హెల్త్ సబ్ సెంటర్ ల ఏర్పాటుకు, ఆలేరు పురపాలక సంఘంలో మంగళవారం, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య స్థల పరిశీలన చేశారు. 1వ సబ్ సెంటర్‌కు ఈదమ్మ గుడి దగ్గర స్థలాన్ని, 2 వ సబ్ సెంటర్ కు పోచమ్మ గుడి ఆవరణలో పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మోరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఆలేరు బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, 12 వార్డు అధ్యక్షులు ఆలేటి బాలకిషన్, చిమ్మి శివ మల్లు, అజయ్, నంద ఐలయ్య, అంజయ్య మనోహర్ , ఎమ్మే సాయిలు, పాసి కంటి కృష్ణ, బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

- సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు చాపల మారయ్య

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

గట్టుప్పల పుట్టపాక గ్రామాల మధ్యలో నిర్మించ తలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీ కి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చాపల మారయ్య, ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేషం, పుట్టపాక ఎంపీటీసీ సభ్యురాలు మర్రి వసంత అన్నారు.ఆదివారం గట్టుప్పల్, పుట్టపాక గ్రామాల్లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం లో వారు మాట్లాడారు.పచ్చని పల్లెల్లో కాలుష్య కారకమైన ఫార్మా కంపెనీ నిర్మాణంను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.కాంతి ఫార్మా కంపెనీ అక్రమ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ చైర్మెన్ బొల్ల శివశంకర్, నాయకులు ఇడం కైలాసం,పుట్టపాక సర్పంచ్ సామల బాస్కర్, సీనియర్ జర్నలిస్టు భీమగాని మహేష్ గౌడ్, సీపీఐ(ఎం), సీపీఐ,కాంగ్రెస్ నాయకులు,ఎండి రబ్బానీ, భీమనపల్లి రమేష్,రాపోలు సత్తయ్య,సామల యాదయ్య, భీమగాని మల్లేషం,నూర్ మహ్మద్,సుక్క కృష్ణ, రైతు ఎం.సత్తయ్య,అమరేందర్,పెట్టుగాళ్ళ అంజయ్య,పాషఖాన్, కర్నాటి అబ్బయ్య,పెద్దగాని రాఘవేంద్ర, రమేష్, ఖమ్మం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నిరసన

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రూ.లక్ష రుణమాఫీ వర్తింప జేయాలని,రాచకొండలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన రైతు చర్చ వేదిక వద్ద ప్ల కార్డు లతో నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్,నాయకులు మందుగల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి,రాసమల్ల యాదయ్య,రత్తుపెల్లి యాదయ్య, కరంటోతు ప్రజ్ఞా నాయక్,రాచకొండ రమేష్, బైకని నరేందర్ పాల్గొన్నారు.

పీర్ల కొట్టాల వద్ద శానిటేషన్ పనులు నిర్వహించాలి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఈనెల 20వ తేది నుండి మొహర్రం నెల ప్రారంభమవుతున్నందున జిల్లా వ్యాప్తంగా ఉన్న పీర్ల కొట్టాల వద్ద శానిటేషన్ పనులు మొరం మట్టి ఎల్ఈడీ లైట్లు వేయాలని కలెక్టర్ ర్యాలయంలో ఏటకు మంగళవారం యాదాద్రి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫీషియల్ మెంబర్ ఎండి.ఇంతియాజ్ వినతిపత్రం అందజేశారు.షియా ముస్లిం లు హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా 29వ తేదిన హైదరాబాద్ చౌరస్తా నుండి ఖాజి మహేల్లా వరకు మాతం ప్రదర్శన నిర్వహిస్తారని కావున అక్కడినుండి ఖాజీ మహేల్లా వరకు లైట్లు వేయాలని కోరారు.



గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో ఎన్నికల తీరు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థి నాయకుడి ఎన్నిక సందర్భంగా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పోటీలో నిలబడి ప్రచారం నిర్వహించారు. జనరల్ ఎలక్షన్లను తలపించే విధంగా విద్యార్థులు క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా ఆర్.ప్రశాంతి బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి మండల కమిటీ ప్రకటన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థాయి పూర్తి స్థాయి కమిటీ ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండలం అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాశం శివా నందు, ఉపాధ్యక్షులుగా చుక్కా స్వామి, ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, సాయి రెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, కార్యదర్శులుగా విట్టల్ వెంకటేశం, బొల్లేపల్లి అశోక్, గులాం రసూల్, చిన్న బత్తిని లూర్ దయ, సంయుక్త కార్యదర్శిగా ఉడుత ధనకోటి, గంగాదేవి రవి, దారావత్ పాండు, సోకం రాజశేఖర్, ఎరుకల రాజు ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు జంగయ్య యాదవ్ తెలిపారు.

జాతీయ నులి పురుగుల దినోత్సవం పై శిక్షణ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి రైతు వేదికలో జాతీయ నులిపురుగుల దినోత్సవం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ , డాక్టర్ యామిని మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల దినోత్సవం ప్రభుత్వ లక్ష్యాలను, అమలు తీరును వైద్య ఆరోగ్య సిబ్బందికి వివరించారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శృతి, గ్రామ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

24న సీపీఐ(ఎం) జిల్లా స్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -రామన్నపేట

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భువనగిరిలో ఈ నెల 24 న నిర్వహించే జిల్లా స్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. స్థానిక పార్టీ మండల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో దీర్ఘకాలికంగా పేరుకు పోయిన ప్రజా సమస్యలు, చిన్న నీటి వనరులు, కాల్వల ఆధునీకరణ, రైతులకు నష్ట పరిహారం, మూసీ కాల్వలకు కాళేశ్వరం గోదావరి జలాలల మళ్ళింపు, భూ సమస్యలకు, ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలనే ప్రధాన సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పార్టీ పోరాట కార్యాచరణకు ఈ వర్క్ షాప్ మార్గదర్శకం చేయనుందన్నారు. అనంతరం దశల వారిగా పోరాటాలు నిర్వహిస్తున్నారు. పార్టీ జిల్లా, మండల నాయకత్వం హాజరై వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్, బోయిని ఆనంద్, గాదె నరేందర్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ఎండి.రషీద్, మేడి గణేష్, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేపట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

బొమ్మలరామారం : బొమ్మలరామారం నుంచి హాజీపురం వరకు, హాజీపురం నుంచి మాచన్ పల్లి గ్రామం వరకు నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులకు కొన్ని నెలల క్రితం శంకుస్థాపన చేసి వదిలేసారని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని మండిపడ్డారు. పంట పొలాల్లోకి వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకవైపు వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువులు విత్తనాలను తీసుకుపోవడానికి పంట పొలాల్లోకి వెళ్లే ట్రాక్టర్ల



రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ వెంటనే నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల గైడర్ దాసరి పాండు , మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం, మైలారం లక్ష్మయ్య, కుమార్ బ్రహ్మచారి, ముక్కల పున్నమ్మ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన నాయకుడు ప్రకాశంశర్మ



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బాలరాజు

నవతెలంగాణ-మోత్కూరు

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన నాయకుడు మోత్కూరు ప్రకాశం శర్మ అని, ప్రకాశం శర్మ స్ఫూర్తితో యువత ప్రభుత్వ విధానాలపై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మోత్కూరు ప్రకాశం శర్మ 7వ వర్ధంతి మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోగ్రామశాఖ కార్యదర్శి మాంద్ర చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం శర్మ ప్రజల పక్షాన నిలిచి ఈ ప్రాంతంలో మంచిపేరుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు మతోన్మాద భావజాలంతో జాతీయ సమైక్య వాదాన్ని విభజిస్తుందని, ప్రజల మధ్య మతచిచ్చు పెడుతూ దేశంలో అశాంతి సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నా బీజేపీ అవేవీ పట్టించుకోకుండా ప్రజలను మతం పేరుతో రెచ్చగొడుతుందని, ప్రజలు బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని, ప్రజా వ్యతిరేక విధానాలు, ధరలపై నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరు నరహరిశర్మ, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చింతల కృష్ణారెడ్డి, సీపీఐ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, ఎం.తిరుపతి, నాయకులు దడిపెల్లి ప్రభాకర్, పైళ్ల రాంరెడ్డి, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

- జీఎంపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బండారు నర్సింహా

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని మల్లిఖార్జున గొర్రెలు, మేకల పెంపకందారుల సహకారసంఘానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గొర్ల పథకానికి సంబంధించి 12 యూనిట్లు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీకి సహకరించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, ఆలె నాగరాజు, కురుమ సంఘం జిల్లా కోశాధికారి చిన్నం బాలరాజు, ఆవుల యేసు, నల్ల పర్వతాలు, జంగయ్య, వెంకటేశ్, బాలరాజు, శంకర్, ముక్కెర ఫక్కీరు, జెనిగల లింగస్వామి, నల్ల బాలకృష్ణ, పారిజాత, కేసాని యాదమ్మ పాల్గొన్నారు.

పెరిగిన కూరగాయల ధరలను తగ్గించాలి



- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ- భువనగిరి

పెరిగిన కూరగాయల ధరలను తగ్గించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బంజారాహిల్స్ లో కూరగాయల ధరలు నియంత్రించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టమాటా ధర 100కు పైగా పెరగడంతో పాటు ఇతర కూరగాయలను ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలపై భారం పడుతుందని వీటిని ప్రభుత్వం నియంత్రించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, ఐద్వా నాయకులు గద్దమల్ల బాలమణి, రేణుక, జ్యోతి, అశ్వర, ఎల్లమ్మ, రమాదేవి, లక్ష్మీ, మాధవి, హారిక, స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది కుక్క కలలు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్ 'బూడిదలో పండిన కుక్క మాదిరి కలలు కంటుంది' అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతు చేర్చా వేదికలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్తును ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెస్ కు కన్ను కుట్టిందన్నారు. రోజుకు మూడు గంటల విద్యుత్తు ఇస్తే చాలు అంటూ రైతు వ్యతిరేకంగా మాట్లాడడం కాంగ్రెస్ కు తగదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రోజుకు 5,6 గంటలు కరెంటు ఇస్తున్నామని చెప్పుతూ రెండు గంటలు ఇచ్చేవారు కాదన్నారు. రైతుల ట్రాన్‌ఫార్మర్ కావాలని అడిగితే మూడేండ్లయినా ఇచ్చేవారు కాదన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మూడు రోజుల్లోనే ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తున్నామన్నారు.రైతులకు నాణ్యమైన విద్యుత్ అందజేసేందుకు మునుగోడు నియోజకవర్గం లో 14 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు.అదనంగా మరో ఆరు సబ్ స్టేషన్ లకు మంజూరి ఇచ్చామన్నారు. మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రారంభించ బోతున్నామన్నారు. రైతులు విద్యుత్ కోసం ధర్నా చేస్తే హైదరాబాదులో చంద్రబాబు నాయుడు రైతులను పిట్టల కాల్చి చంపారన్నారు.చంద్రబాబు నాయుడు పార్టీ నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు వద్దనడం సరికాదన్నారు.రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు



ఇచ్చే బీఆర్ఎస్ కావాలో,మూడు గంటల విద్యుత్తు ఇచ్చే కాంగ్రెస్ కావాలో,మతం పేరుతో మంటలు పెట్టే బీజేపీ కావాలో రైతులు నిర్ణయించుకోవాలన్నారు.కాంగ్రెస్, బీజేపీలో ఉచితలను ఎత్తేసే పార్టీలన్నారు.ఆ పార్టీలకు ప్రజలు పాతర వేయాలన్నారు.ఉచితంగా 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపించాలన్నారు.ఇక్కడ గులాబీ జెండా ఎగరాలి, అక్కడ ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలి అందుకు మీరు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజులు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జక్కిడి యాది రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు సుర్వి యాదయ్య, కట్టెల బిక్షపతి, పాండురంగ నాయక్,కొర్ర లచ్చిరాం, పీఏసీఎస్ చైర్మెన్ జక్కడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య,మన్నే ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పక్కాగా అమలు

- కలెక్టర్ పమేలా సత్పతి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పక్కాగా అమలు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం నాడు ఆరుగురు ట్రైనీ ఐఏఎస్‌ల బృందం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారిని వారి చాంబర్లలో కలిశారు. ఈ సందర్భంగా వారితో జిల్లా కలెక్టర్ విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, స్వయం సహాయక మహిళా సంఘాల పనితీరు, బ్యాంక్ రుణాల వినియోగం, ఉపాధి పనుల అమలు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమం, చేనేత పట్టు చీరల ఉత్పత్తి, మహిళా ఉత్పత్తులు, తదితర అభివృద్ధి సంక్షేమ రంగాలలో జరుగుతున్న పనులను వివరించారు. జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల అమలు పట్ల ఐఏఎస్ శిక్షణ బృందం సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఆరుగురు ఐఏఎస్ ట్రైనీ బృందంలో కొప్పిశెట్టి కిరణ్మయి, శారదా శుక్ల, అమిత్ మాలెకుపటి, వికాస్ మహత్, ఉమాశంకర ప్రసాద్, మయాంక్ సింగ్ ఉన్నారు. వారి వెంట ఎంసిహెచ్ఆర్డి ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఉన్నారు. అనంతరం బృందం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వెళ్లారు.

బీఎల్ఓయాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమాలు

బూత్ లెవల్ ఆఫీసర్లకు 6,7,8 ఫారములపై, బీఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేటులో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు నర్సింహ్మారెడ్డి, హరినాథరెడ్డి కలిసి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు బూత్ లెవల్ ఆఫీసర్స్ నిర్వహించాల్సిన విధులపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు శిక్షణ పొందే అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ మండల కేంద్రాలలో బూత్ లెవల్ ఆఫీసర్లకు 6,7,8 ఫారములపై, చునావ్ పాఠశాల, స్వీప్ కార్యక్రమాలు, బీఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందేలా, వంద శాతం ఓటరు నమోదు చేసేలా శిక్షణ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదారు సురేశ్ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొంగిడి సునీతకు జీపీ వర్కర్స్ వినతి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్న కార్మికులు మంగళవారం యాదగిరిగుట్టలోని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. పారిశుద్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరిలో పనిచేస్తున్న వారికి పనికితగ్గ వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి చైర్మెన్ దాసరి పాండు, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జేఏసీ జిల్లా కన్వీనర్లు, గడ్డం ఈశ్వర్, కొల్లూరు ఆంజనేయులు, స్వామి, మండల జేఏసీ అధ్యక్షులు డి.రామనర్సయ్య ఉపాధ్యక్షులు బి.బాలరాజు, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, బి.నర్సింహ, సహాయ కార్యదర్శి ఎన్.నర్సింహులు, కోశాధికారి స్వామిదాస్, నవీన్, కార్యవర్గ సభ్యులు జగత్ రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం 13వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో సుమారు 50వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. భీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమ్మెలో ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, కార్మికులు మాంద్ర శ్రీను, బిక్షపతి, ఎర్ర రాజు, మారమ్మ జంగమ్మ శివాజీ, రమేశ్, పాపయ్య, నర్సింహా పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బంది పెట్టడం సరికాదని ప్రభుత్వాన్ని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అడిగారు తప్ప మణులు, మాణిక్యాలు అడిగారా అని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్మికులకు ఆర్థిక సాయం చేసి, అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటుందని ఆయన తెలిపారు. జీవో 51 మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేష్, మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు శోభారాణి, సింగన బోయిన జంగయ్య, సహదేవులు, బత్తుల నవీన్, దొమ్మాటి లింగారెడ్డి, అప్పం గోయల్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ :గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం కార్మికులకు బీర్ల ఫౌండేషన్ తరపున రూ.10వేల ఆర్థిక సహకారం ,క్వింటల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్, కార్యదర్శి పచ్చిమట్ల మదర్ ,మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్, మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, జేఏసీ చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు, గోసంగి పరమేష్ ,భోగారం వీరస్వామి, బుగ్గ శ్రీశైలం, పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : 14 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామానికి చెందిన తుమ్మల సంజయ్ వీరారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు భోజన ఖర్చుల నిమిత్తం 7,500 రూపాయలు తుమ్మల యుగంధర్ రెడ్డి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గరిసె రవి, ఈతప రాములు, పాలకూర్ల వెంకటేశం, రావుల బుచ్చిరెడ్డి, గ్రామపంచాయతీ కార్మికులు వడ్డెబోయిన వెంకటేశం, సూరారం మధు, వట్టిపల్లి వెంకటేశం, రాపోలు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ చేయాలని ధర్నా

నవతెలంగాణ -రామన్నపేట

లక్ష రూపాయల పంట రుణమాఫీ చేయాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న పంట రుణమాఫీ చేయలేదని దీంతో రైతులు వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. 24 గంటల ఉచిత కరెంటు పథకం కూడా కాంగ్రెస్ దేనని, నేటి బి ఆర్ ఎస్ పాలకులు 24 గంటల ఉచిత కరెంటు అని చెబుతూ కరెంటు ఇవ్వడం లేదని, అలా ప్రశ్నిస్తే పాలక ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎదురు దాడి చేస్తుందనివిమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేష్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు శోభారాణి, నాయకులు ఐలయ్య, మల్లేష్, సతీష్ , నాగిరెడ్డి , శ్రీను , హరిప్రసాద్ , లింగస్వామి, సింగన బోయిన జంగయ్య, గోపగోని సహదేవులు, బత్తుల నవీన్, సైదులు, వెంకన్న, దొమ్మాటి లింగారెడ్డి, మేడి అంజి, గోయల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-చింతలపాలెం

ఉమా మహేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం బుధవారం ఉంటుందని ఈఓ లక్ష్మణ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీ ఉమా మహేశ్వర, ఆంజనేయ స్వామి దేవస్థానానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారంగా ఈనెల 19న ఆలయ ఆవరణలో ఉదయం 11-00 గంటలకి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం, ఛైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో నియామకం కాబడిన ధర్మకర్తలు, అర్చకులు, దేవాదాయ శాఖా అధికారులు పాల్గొంటారని, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, అధికారులు, అనధికారులు భక్తులు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

రాహుల్‌గాంధీపై మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నెమ్మికల్‌లో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు కందాల వెంకట్‌రెడ్డి మాట్లాడారు.కేటీఆర్‌కు వ్యవసాయం గురించి ఏం తెలుసని, కాంగ్రెస్ ఉచిత కరెంటు ఇచ్చినప్పుడు ఆయన అమెరికాలో ఉన్నాడన్నారు.అలాంటప్పుడు కేటీఆర్, రాహుల్‌గాంధీ గురించి, ఉచిత కరెంటు గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చేది నిజమైతే అయితే సబ్‌స్టేషన్‌లలో లాగ్‌బుక్కులు ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శిగ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అర్ధంకి జానమ్మ నాయకులు భరత్, మాల ఎల్లయ్య, తంగెళ్లవీరారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో...

నూతనకల్ : కాంగ్రెస్ జాతీయనాయకులు రాహుల్‌గాంధీపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొల్లం కృష్ణారెడ్డి, కట్ట మల్లారెడ్డి, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య జటంగి గణేష్ , ఎన్ఎస్‌యూఐ నాయకులు మరికంటి అశోక్, బొల్లు సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీపై చేసిన వ్యాఖ్యలు సరికావని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతూ రాహుల్‌గాంధీకి వ్యవసాయం గురించి ఏం తెలుసని అన్నారన్నారు.నేడు అడుగుతున్నా కేటీఆర్ మీకు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడం తెలుసా.. ప్రాణాలివ్వడం అంటే అగ్గిపెట్టె మర్చిపోవడం కాదని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని, తొందరలోనే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

చివ్వెంల: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, సీనియర్‌నాయకులు చింతమళ్ల రమేశ్,లాలూనాయక్, మహేందర్‌నాయక్, వెంకన్న, గుద్దేటి వెంకన్న, హరికృష్ణ, కొండల్, బాల్‌రెడ్డి,రమణ, రాములునాయక్, వెంకటేశ్వర్లు, మోహన్‌బాబు, చందునాయక్, పాండునాయక్ పాల్గొన్నారు.

ఘనంగా శీత్లాభవాని పండుగ

చింతలపాలెం:మండలవ్యాప్తంగా గిరిజనులు మంగళవారం శీత్లా పండుగను నిర్వహించుకున్నారు.ఆయా తండాల పెద్దలు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతిని పూజిస్తూ వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, భవాని తల్లిని భక్తిశ్రద్ధలతో పూజలు జరుపు తామన్నారు.శీత్లాపండుగకు అనుబంధం పండుగ తీజ్ పండుగను తొమ్మిది రోజులు జరుపుకుంటారని తెలిపారు.ఈ తీజ్ పండుగను గిరిజనులు ఆడపిల్లలకు ప్రముఖమైనదన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ తండా సర్పంచ్ అరుణ శ్రీనునాయక్, కొత్తగూడెం సర్పంచ్ బుక్యా లక్యారాం, ఎర్రకుంటతండా సర్పంచ్ బుజ్జి హుస్సేన్‌నాయక్, ఉపసర్పంచ్ కృష్ణ, తండాల పెద్దనాయక్‌లు, తండాల చిన్ననాయక్‌లు, తండా పూజారులు, తండా పెద్దలు, చిన్నలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకుల సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలి

నవతెలంగాణ-చివ్వెంల

మినీ గురుకుల సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మినీ గురుకుల సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె నిర్వహించారు.సమ్మె చేస్తున్న మినీ గురుకుల ఉద్యోగులకు టీఎస్ యూటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, మినీ గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ గ్రామపంచాయతీ కార్మికులు పట్టణంలో ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు.డప్పు చప్పుళ్ళతో నినాదాలతో పట్టణంలోని విష్ణురామ థియేటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కచ్చితంగా అసెంబ్లీలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల గురించి ప్రస్తావిస్తానని వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, బి.స్వరాజ్యం, మల్లెల వెంకన్న,ప్రజాసంఘాల నాయకులు జె.నర్సింహారావు,సాయికుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్:గ్రామపంచాయతీ సిబ్బంది 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కార్మికుల సమస్యలపై చర్చకు పిలవకపోవడం అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు.రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టణ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇంటి ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్,ఎండి .రన్ మియా, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, టిఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షులు సైదులు, పచ్చిపాల ఉపేందర్ ,హసన్ మియా, వీరారెడ్డి, రవి, మైసయ్య సైదులు, మదార్, కాశయ్య చిన్నపంగు వెంకటి, ఆనంద్,మ ల్లికార్జున్ ,వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ ,అంజిబాబు, సత్యమ్మ, వెంకటమ్మ, రమణ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో...



హుజూర్‌నగర్‌లో..

ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ చల్లా శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నేరేడుచర్ల చౌరస్తాలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.భారీ కేక్ కట్ చేశారు.అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగెండ్ల. శ్రీధర్, డీసీసీబీ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ వీరయ్య, వైస్ఎంపీపీ తాళ్లూరు లక్ష్మీనారాయణ,4వవార్డు కౌన్సిలర్ భాష,6వ వార్డు కౌన్సిలర్ తాళ్లూరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, బీఆర్ఎస్ నాయకులు కొనటం ఆదిరెడ్డి,వల్లంశట్లరమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కుంకు శ్రీను, అలక సైదిరెడ్డి, ఇంజమూరి రాములు, వేమూరి నారాయణ, శాఖమూరి శ్రీకాంత్,పోకబత్తిని రాజేష్, షేక్ ఇస్మాయిల్, చింతలచెర్వు సైదులు,తుమ్మలూరు సైదిరెడ్డి, గంట సైదులు, నక్క రమాదేవి, కట్ట కళావతి,కొమ్రరాజు వెంకట్, రూపాని ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలో మంత్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు.అనంతరం మండలకేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ చేతి బ్లౌజులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమండల అధ్యక్షుడు తాటికొండసీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి



నేరేడుచర్లలో..

సైదులు, సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కటకంవెంకటేశ్వర్లు, పులుసు యాదగిరిగౌడ్, దొంగరి శ్రీనివాస్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గోపగాని రమేష్‌గౌడ్, పరమేష్, ఎల్లబోయినబిక్షం, తునికిసాయిలు, దుర్గయ్య, యాదగిరి, తడకమల్ల రవికుమార్ పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మీటర్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు చూడిలింగారెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, సురేందర్‌నాయక్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నమల్లయ్యయాదవ్, ప్రధానకార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, నాయకులు పన్నాల సైదిరెడ్డి, చురకంటి చంద్రారెడ్డి,మట్టపల్లి గంగయ్య, బాణాల సత్యనారాయణరెడ్డి,మల్లికార్జున్, ప్రశాంత్‌రెడ్డి,రేసు వెంకటేశ్వర్లు, మన్నెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం: నాగారం మండల కేంద్రంలో మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినవేడుకలు నిర్వహించారు.అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,ఎంపీపీ కూరంమణివెంకన్న, వైస్ఎంపీపీ గుంతకండ్ల మణిమాల,రైతుసమన్వయ సమితి మండలకోఆర్డినేటర్ గుండగాని అంజయ్య,వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పొదిలరమేష్,దోమలబాలమల్లు, ఈదుల కిరణ్, తరాల ఆంజనేయులు, మల్యాల అశోక్,ఉమామల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి చిలుకూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోనూ మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.కొమ్మాల గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట సురేందర్ రెడ్డి నిర్వహించారు.ఎంపీటీసీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇండ్లు దగ్ధం

- వనపర్తి సేవాదళం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యుద్ఘాతంతో ఇండ్లు దగ్ధమైన సంఘటన సోమవారం రాత్రి పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కట్టెకోల రమేష్ మిల్లు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సోమవారం రాత్రి గదిలో ఎవరూ లేని సమయంలో తిరుగుతున్న ఫ్యాన్ నుండి మంటలు చెలరేగి విద్యుద్ఘాతమైంది.దీంతో రమేష్ తన అప్పు తీర్చడం కోసం తీసుకొచ్చిన రూ.1.50 లక్షలు బీరువాలో దాచాడు.ఈ ప్రమాదంలో బీరువాలో ఉన్న నగదు కాలిబూడిదైంది.చుట్టుపక్కల ఉన్న బట్టలు,సామగ్రి కొంతమేర తగులబడ్డాయి.గదిలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.మంటలు గదిలో వ్యాపించి శబ్దాలు రావడంతో ఆరుబయట నిద్రిస్తున్న ఒక్కసారిగా మేల్కొని చూస్తే మంటలు గదిలో వ్యాపించి ఉన్నాయి.వాటిని చుట్టుపక్కల వారి సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.సుమారు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లింది. సంఘటన స్థలాన్ని ఆర్ఐ నగేష్ పరిశీలించారు.తమకు న్యాయం చేయాలని అధికారులను బాధితుడు వేడుకున్నాడు.

ఆర్థిక సహాయం చేసిన వనపర్తి సేవాదళం ట్రస్ట్

విషయం తెలుసుకున్న వనపర్తి సేవాదళం ట్రస్ట్ సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించి వారికి మనోధైర్యం నింపి ట్రస్టు ద్వారా కుటుంబానికి ఆర్థికసహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సేవాదళం ట్రస్ట్ చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ,ట్రస్ట్ సభ్యులు కాసానిశివ,దొంగరిబాబు, మైలారిశెట్టి పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారం ఇస్తే మళ్ళీ రాష్ట్రం అంధకారంలోకి..

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ అధికారంలోకొస్తే మళ్ళీ రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్వాలపురం గ్రామ శివారులో ఉన్న రైతువేదికలో జరిగిన రైతుల సమావేశానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు.సీఎం కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయరంగం గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు.24 గంటల కరెంట్ ఇవ్వడం, వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతుబంధు అందించడం,కృష్ణా, గోదావరి బేసిన్ నుండి సాగునీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తు న్నారన్నారు.ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. మూడు పంటలకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో.. మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో ఆలోచన చేయాలన్నారు.విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, దొడ్డ సురేష్‌బాబు, అనంత సైదయ్య, ఏలూరి వెంకటేశ్వరరావు, వెనపల్లి వెంకటయ్య, ఈదుల కృష్ణయ్య, సొసైటీ చైర్మెన్లు కొండా సైదయ్య, ఆవులరామారావు, నలజాలశ్రీనివాసరావు, ముత్తవరపురమేష్, భాష్యంసైదులు,అలసగానిజనార్దన్, రాంరెడ్డి, కందిబండ సత్యనారాయణ,తోగరు సీతారాములు, సమితి కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు పైమట్టి ..ఇబ్బందుల్లో వాహనదారులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి టూ తుక్కాపూర్ నుంచి గౌస్ నగర్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన గుంతలు తీసి రోడ్డు మధ్యలో పోయడంతో వాహనదారులకు ప్రమాదకరంగా తయారైంది. తుక్కాపూర్ నుంచి గౌస్ నగర్ కు వరకు ఎయిర్‌టెల్ 5జీసేవలు విస్తరించేందుకు రోడ్డు పక్కన జేసీబీ సహాయంతో గుంతలు తీస్తున్నారు. రోడ్డు పక్కన గుంతలు చూసి పైపులు వేస్తున్నారు. గత వారం రోజులుగా మట్టి తీయడం రోడ్డు మధ్యలో పోయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన రోడ్డు మధ్యలో పోయడం ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పనులు త్వరగా తిన పూర్తిచేసి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి పనులు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేసే వద్ద ఉండకుండా బీసీబీ వారితో పనులు చేయించడం వల్ల వారి ఇష్టం వచ్చినట్లు రోడ్డు మధ్యలో మట్టిని పోస్తున్నాడు.

భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని 12వ వార్డు కొలంపాక రోడ్డు వద్ద మురుగు కాలువ పై కొందరు మట్టి పోసి ఆక్రమణలు చేస్తున్నారని, వారి చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీ వాసులు మంగళవారం ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత చర్యలు తీసుకోవాలని కోరుతూ, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. 12వ వార్డులో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రతి ఏటా వచ్చే వరద నీటితో ఇండ్లు ముంపుకు గురవుతున్నాయి. ఈ విషయమై ప్రత్యేక మున్సిపల్ అధికారులకు అన్నివాసులు గతంలోనే వినతి పత్రాలు అందజేశారు . కాలువ వెంబడి ఆక్రమ నిర్మాణాలు చేపట్టడంతో 12వ వార్డులో చాలా ఇండ్లు ముప్పుకు గురవుతున్నాయి. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆర్థిక సాయం

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆ కుటుంబాన్ని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య పరామర్శించారు. నాగమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కాప రవి, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న,సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల ఇన్చార్జి గౌరు శ్రీనివాస్, దీటి సందీప్, మరాటి అంజయ్య, పోచం సోమయ్య, గుంటి సతీష్ కుమార్, గుదె మధుసూదన్, జక్కుల రామ్ యాదవ్, ఎన్.మహేష్, నోముల వెంకన్న, జె.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సర్పంచ్ మరిపెల్లి యాదయ్య అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామ పాఠశాలలో మంగళవారం విద్యా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అవసరాలు, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పాఠశాలకు దివీస్ కంపెనీ అందించినవాటర్ ఫిల్టర్ కు పైప్ లైన్ వేసి నీటి సరఫరా చేయాలని, తరగతి గదుల్లో కరెంట్ ఏర్పాటు చేసి ఫ్యాన్లు బిగించాలని, మరుగుదొడ్ల గుంతను పునరుద్ధరించాలని, స్కావెంజర్ కొరతను తీర్చేందుకు దృష్టి సారించాలని,ప్రతినెలా చివరలో విద్యార్థుల భవిష్యత్ ప్రగతిపై చర్చించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, ఎస్ఎంసీ చైర్మన్ కంపెల్లి మంజుల, స్కూల్ బెస్ట్ స్టూడెంట్స్ అవార్డుల దాత పులగం వెంకట్ రెడ్డి, హెచ్ఎం జి.మురళీధర్, ఉపాధ్యాయులు నర్సయ్య, జబీనా, అశోక్, లింగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె వాయిదా

నవతెలంగాణ -భువనగిరి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు విడుదల చేస్తామని ప్రకటించినందున నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమాన్ తెలిపారు మంగళవారం విద్యాశాఖ కార్యాలయం వద్ద కార్మికులు జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణను కలిసి జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలపై పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, వంట కార్మికుల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -రామన్నపేట

మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అదే సమయంలో భువనగిరి నుండి నల్గొండకు వెళుతున్న మంత్రి జగదీష్ రెడ్డిని ఆపి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు గొరిగె నరసింహ, ఎండి అమీర్, నాయకులు నీల దయాకర్, బందెల రాములు, అంతటి రమేష్, బద్దుల రమేష్, రామిణి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : యాదాద్రి భువనగిరికి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం మంత్రి జగదీశ్వర్ రెడ్డిని హైదరాబాదులో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

ఆలేరుటౌన్ : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని, నార్మల్ మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం సూర్యాపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు, దొంతిరి. సోమిరెడ్డి,అరుకాల గాల్ రెడ్డి , వెంకట్ రామ్ రెడ్డి , సురేందర్ రెడ్డి , రచ్చ లక్ష్మి నరసింహా రెడ్డి , కందాల అలివేలు, రంగారెడ్డి , గూడూరు శ్రీధర్ రెడ్డి , కస్తూరి పాండు , జి. రాంరెడ్డి ,మందడి ప్రభాకర్ రెడ్డి, సంస్థ ఎండీ బి . క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ దర్శనాల అంజయ్య ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ,పీఏసీఎస్ చైర్మెన్‌పొన్నాల వెంకటేశ్వర్లు ,మాజీ ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి, మండల యువ నాయకులు బాలెంల నరేందర్ ,సీనియర్ నాయకులు బాలెంల అరవింద్, మాజీ ఎంపీటీసీ ఎలెందర్ యాదవ్ ,మందుల కిరణ్, మహేందర్ నాయకులు శ్రీరాముల ప్రదీప్, ఈటికల ఆంజనేయులు ,వెంకట్ రెడ్డి ,వయ్యాపుల రమేష్, బాలెంల మహేందర్, బాలెంల సురేష్ ,బాలెంల నరేష్, బాలెంల, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్ సీలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోమల్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, సర్పంచ్ పేలపూడి మధు, కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, గనగాని నర్సింహ, మహిళా మండల, పట్టణ అధ్యక్షురాళు మల్లంఅనిత, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని శర్బనపురం గ్రామానికి చెందిన ఆలేరు పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కేక్ కట్ చేసి శాలువతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాధాశ్రమంలో మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను విద్యుత్తు కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మానాన్నా అనాధాశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి ఎస్‌కె.మజీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్వతాలు, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, వెంకటనారాయణ, బిక్షమయ్య, సదానంద్ పాల్గొన్నారు.

20న నులిపురుగుల నివారణా మాత్రల పంపిణీ

- **ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలు మాత్రమే మింగాలి**
- **జిల్లా వ్యాప్తంగా 1,72,285 మంది మాత్రల పంపిణీ**
- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జున్ రావు**

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలను రక్తహీనత తగ్గించడానికి జాతీయ పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి రౌండులో జులై 20వ తేదీన ఒక సంవత్సరం నుంచి 19 ఏండ్లలోపు పిల్లలకు 1,72,285 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నారు.

పథకం ఉద్దేశం...

ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలలో నులిపురుగులు ఆహారం, మనుగడ్డ కోసం మానవ ప్రజలలో నివసించే పరాన జీవులు పురుగులు మానవ శరీరానికి ఉద్దేశించిన పోషకాలను తినేస్తాయి. పోషకాలను తినివేయడంతో పిల్లలలో రక్తహీనత ఏర్పాటు పెరుగుదల కుంటుపడుతుంది. సరైన పోషణ లభించేందుకు పెరుగుదలను సక్రమంగా ఉండేందుకు మాత్రలు పంపిణీ చేస్తున్నారు.

పంపిణీ కేంద్రాలు....

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఉన్న ఒకటో తరగతి నుంచి 19 సంవత్సరాల లోపు వయసు గల విద్యార్థులకు ఇతర పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.



జిల్లాలోని పంపిణీ కేంద్రాలు....

లబ్ధిదారుల సంఖ్య...

యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. 91 అంగన్వాడి కేంద్రాల ద్వారా 22,257 మంది పిల్లలకు ఆల్బెండజోళ్లు మాత్రలు పంపిణీ చేయనున్నారు. అంగన్వాడి కేంద్రాలకు వెళ్ళని పిల్లలు 6891 మంది పిల్లలకు ఇంటికి వెళ్లి మాత్రలు అందించనున్నారు. 737 ప్రభుత్వ పాఠశాలలో 62,887 మంది పిల్లలకు పంపిణీ చేయనున్నారు. 157 ప్రైవేట్ పాఠశాలల 57,479 మంది పిల్లలకు, పాఠశాలలకు వెళ్ళని పిల్లలను 2525 మందిగా గుర్తించారు. జూనియర్ ఎడిట్ కళాశాలలో 29 ఉండగా అందులో 6,853 మంది పిల్లలకు , ప్రైవేట్ కాలేజీలు 28 ఉండగా 72 93 మంది పిల్లలకు , మూడు పాలిటెక్నికల్ కళాశాలలో 425 మంది పిల్లలకు, ఒకేషనల్ కాలేజీలు రెండు ఉండగా 326 మంది పిల్లలకు ఆల్బెండజోళ్ళు మాత్రలు పంపిణీ చేయనున్నారు. జిల్లా మొత్తంగా 1,72,285 మంది పిల్లలకు పంపిణీ చేయడానికి అధికారులు అన్నీ చర్యలు చేపట్టారు. జులై 20వ తేదీన మాత్రలు తీసుకొని వారు 27వ తేదీన తీసుకోవడానికి అవకాశం కల్పించారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ అన్ని చర్యలు పూర్తి చేశాం....

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు....

యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,72,285 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు తెలిపారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలు సగం టాబ్లెట్లు అనగా 200 గ్రాముల చూర్ణం చేసి నీటిలో కలిపి త్రాగాలని సూచించారు. రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలు ఒక టాబ్లెట్ 400 గ్రాముల మాత్రను చూర్ణం చేసి నీటిలో కలిపి తాగాలని సూచించారు. మూడు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు ఒక టాబ్లెట్ 400 గ్రాములను తీసుకోవాలని సూచించారు. జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలలో నూలి పురుగుల నివారణకు అందరూ సహకరించాలని కోరారు.

విద్యార్థులకు ఉచిత కంటి శిబిరం

నవతెలంగాణ - భువనగిరి

రోటరీ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు డాక్టర్ పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి సౌజన్యంతో వందమందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 15 మందికి వివేరా హోటల్ అధినేత సద్ది వెంకటరెడ్డి సహకారంతో కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఫకీర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పట్టణంలో మండలంలో 52 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికీ ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, పకీరు కొండల్ రెడ్డి అధ్యక్షులు, కోశాధికారి గుమ్మల మల్లేశం, బుస రమేష్ ఫౌండేషన్ చైర్మెన్, సభ్యులు ఎస్పీ ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయులు మెండు భాస్కర్, ఉపాధ్యాయ బృందం , సుమంత్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గుబులు పుట్టిస్తున్న గుంత

నవతెలంగాణ -బొమ్మలరామరం



మండలంలో యావపూర్ తండా నుండి జలాల్ పూర్ రోడ్డు మార్గంలో భారీ గుంత ఏర్పడింది. భారీ వాహనాలు వెళ్లడంతో చిన్న గుంత కాస్త పెద్దగా మారుతోంది.యావపూర్ నుండి జలాల్ పూర్, వరకు రోడ్డు కాస్త గుంతలుగా మారింది. అధికారులు వస్తుంటారు పోతుంటారు,కానీ ఈ రోడ్డు మాత్రం మరమ్మతులు చేస్తలేరని గ్రామస్తులు వాపోతున్నారు. వాహనదారులు పడిపోయే ప్రమాదం ఉందని,రాత్రి వేళల్లో కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. వాహనదారులు ఎంత జాగ్రత్తగా నడిపిన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తరచూ ఈ రోడ్డు వెంబడి స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, వెళ్లడంతో డ్రైవర్లకు కత్తి మీద సాముల మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, గుంతను పూడ్చాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మోత్కూరు

రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు,నాయకులు పఠ్రెపాటి యుగంధర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, పురుగుల నర్సింహ, బద్దం నాగార్జునరెడ్డి, రాచకొండ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- భువనగిరి

ఈనెల 21న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ విద్యార్థులతో కలిసి మంగళవారం భువనగిరిలో అభివాదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఢిల్లీలో పార్లమెంటును ముట్టడి చేసి జంతర్ బంద్ తర్వాత ధర్నా నిర్వహించడానికి విద్యార్థులు తరలిరావాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బిల్లా సంతోష్ నేత, సురేష్, మానస గౌడ్, విగ్నేశ్వరి, రమాదేవి, సుస్మిత, పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్

నవతెలంగాణ -ఆలేరురూరల్

రైతు ల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు నడుస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిగాడి అశోక్ అన్నారు. మంగళవారం మండలంలోని శారాజపేట గ్రామంలో బస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు ఉందన్నారు రైతుబంధు కింద సంవత్సరానికి 10వేలు అందిస్తున్న ఆపద్బాంధవుడు కేసీఆర్ అన్నారు రైతుల పక్షాన నిత్యం ఉండి రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల జనరల్ సెక్రెటరీ రచ్చ రామ నరసయ్య ,ఉప సర్పంచ్ కంతి మహేందర్, వార్డు సభ్యులు పసుపుల సురేష్ ,నాయకులు రవి, బాబా తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకునిర్వహించనున్నట్టు ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మి నర్సింహారెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మేడి రవిచంద్రకు సన్మానం

నవతెలంగాణ -రామన్నపేట

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నూతనంగా నియమితులైన రామన్నపేట మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన మేడి రవిచంద్రను మంగళవారం మండల కేంద్రంలో త్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు దైద రవీందర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నాగ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు గాదె శోభరాణి, పలువురు గ్రామ శాఖ అధ్యక్షులు సింగనబోయిన జంగయ్య, మద్దేపురి ఐలయ్య, దొమ్మాటి లింగారెడ్డి, శీను, సతీష్, సైదులు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నల్గొండకలెక్టరేట్



కొండమల్లేపల్లి

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. క్రైస్తవ మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ కే అపూర్వరావ్, అడిషనల్ ఎస్పీ ప్రసాద్ రావు, డీఆర్‌డీఏ పీడీ కాళిందిని మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ , నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు అనీఫ్ ముక్తదీర్, స్థానిక కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలోని కనకదుర్గ గుడి సెంటర్లో మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి మాట్లాడారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్రంలో 24 గంటల కరెంటు నిరంతరంగా అందిస్తున్న,చిట్యాల మున్సిపాలిటీకి అభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కురెళ్ళ లింగస్వామి, మేౕడే సైదులు ,వనమా వెంకటేశ్వర్లు , పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య , పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్టా చంద్రకాంత్ ,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య , కోనేటి కృష్ణ, నాయకులు జగిని బిక్షం రెడ్డి , జిట్టా బొందయ్య , సిల్వర్ శేఖర్ దాసరి నరసింహ , రుద్రవరం యాదయ్య , కుక్కల మోహన్ , బోర్ర రెడ్డి , చిత్రగంటి ప్రవీణ్ , ఆవుల ఆనంద్ ,జిట్ట శేఖర్ , జోగు శ్రీకాంత్ , సంసింగ్ ,గండమల్ల శంకర్ , అమ్మ మదన్ చిత్రగంటి నాగరాజు, గోలి భాస్కర్ చింతపల్లి బిక్షం , మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హాలియా : అనుమల మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుమతి పురుషోత్తమ్ ఆధ్వర్యంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.తదనంతరం ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మెన్ ఎడవెల్లి విజేందర్‌రెడ్డి, ఎడమ కాలువ మాజీ వైస్ చైర్మెన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, రైతుసమన్వయ సమితి మండలఅధ్యక్షులు రావుల చిన్నభిక్షం, అనుముల మండల వైస్‌ఎంపీపీ అరుణ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వేంపాటి పార్వతమ్మ శంకరయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మెన్ కేవీ.రామారావు, తిరుమలగిరి ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జెడ్పీటీసీ సూర్య భాషానాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు, ముస్లిం మైనారిటీ జిల్లా నాయకులు అంజద్‌ఖాన్ పాల్గొన్నారు.

చండూరు : మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దావాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న , భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్, కోడి వెంకన్న, కొండ్రెడ్డి యాదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, పెద్దగోని వెంకన్న, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, తేలు కుంట్ల జానయ్య, కల్మి కొండ జనార్ధన్, పున్న ధర్మేందర్, జూలూరు శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా అభివృద్ధి, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమగాని మహేష్ గౌడ్ గజమాలతో సత్కరించారు. అనంతరం పూల మొక్కను బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గట్టుప్పల మండల ఏర్పాటుతో పాటు మండల అభివృద్ధి కోసం జిల్లా మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తో కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి కృషి,ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పట్టుదలతో గట్టుప్పల మండలం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్,దాసు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు మండలఅధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దస్రునాయక్, సర్పంచ్ భీంసింగ్‌నాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, పాండునాయక్,తులసిరామ్‌నాయక్, వార్డు సభ్యులు జనార్ధన్, మేదరి శ్రీను, ఏరుకొండ చంద్రయ్య, సిహెచ్ ధనుంజయ పాల్గొన్నారు.

నకిరేకల్ : విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్ లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో కేక్ కట్ చేసి స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక హెూటల్ వివేర లో జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంధాల య సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి. సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

విద్యార్థులకు బస్‌పాసులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎన్బీఆర్ ఫౌండేషన్‌ఆధ్వర్యంలో మంత్రివర్యులు జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం నియోజకవర్గ గ్రామాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు బస్సుపాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్ వజ్రం,ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ దైద శ్యాంసుందర్, బీఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ , ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కందికంటి అంజయ్యను పరామర్శించిన మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ -నకిరేకల్

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు కందికంటి అంజయ్య ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంటల ఆనంద్ బాబు, నాయకులు కదిరి శ్రీరాములు, పందుల వెంకట్, వంగూరి ప్రసాద్, గాజుల సుకన్య, పన్నాల రాఘవరెడ్డి, యాతాకుల అంజయ్య, ప్యాతాకుల కిరణ్, సతీష్, కాశిరాం ఉన్నారు.

మడిగలు కోల్పోతున్న వారికి ముందస్తుగా నోటీసులు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ - చండూరు

చండూరు మున్సిపాలిటీ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా మడిగలు, ఇండ్లు కోల్పోతున్న బాధితులందరికీ ముందస్తుగా నోటీసులు జారీ చేసి నిర్ణీత గడువు ఇవ్వాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు రాజు సతీష్ కుమార్ మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ నుండి, హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు విస్తరణను 100 ఫీట్లు కచ్చితంగా ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దోటి వెంకన్న, దోటి యాదయ్య, దోమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

.విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

విద్యుద్ఘాతంతో ఆవు మృతిచెందిన సంఘటన మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురంలో జరిగింది. గ్రామానికి చెందిన నిరుపేద రైతు కొమరాజు శివరాజా పాడి ఆవు సుమారు లక్ష రూపాయల విలువచేసే ఆవు వ్యవసాయ బావి వద్ద ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మారం దగ్గర విద్యుద్ఘాతానికి గురై చనిపోవడంతో ఆ రైతు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. తనకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాడు.

బజారయ్యకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుపహాడ్ గ్రామానికి చెందిన దొంగరి బజారయ్య(భిక్షమయ్య) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.కాగా ఆయన మృతదేహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు వేర్వేరుగా హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, తూములఇంద్రసేనారావు, సముద్రాల రాంబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, మండలఅధ్యక్షుడు పోకల రాములు, మున్నా వెంకన్న, వినోద్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నిరుపేద ప్రజల ఇండ్ల స్థలాల కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య హెచ్చరించారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 243, 244 ప్రభుత్వ భూమిలో 7, 8 సంవత్సరాల నుండి గుడిసె లేసి పేదలు పోరాడుతుంటే పోలీసు వారు ,రెవెన్యూ వారు వాటిని తొలగించి అక్రమ కేసులు పెట్టి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.11 మందిని జైలుకు పంపించి అక్రమకేసులు బనాయించి ప్రజలపై బెదిరింపులకు పాల్పడుతున్నరని ఆరోపించారు.ప్రభుత్వం తీరు,రెవెన్యూ, పోలీసుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ వస్తే పేదల బ్రతుకులు మారుతాయని ఆశించామని కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు బతుకులు లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.పేదలందరికీ డబుల్ బెడ్ రూం లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడని, ఇప్పుడేమో స్థలం ఉన్నవారికి నిర్మాణానికి మూడు లక్షలు ఇస్తామని మరోసారి మోసం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్,నాయకులు వాస పల్లయ్య, కర్నాకర్, హుస్సేన్, పావని,సత్తెమ్మ, మాలంబి, దుర్గమ్మ, లక్ష్మయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- **21న డీఈఓ కార్యాలయం ముట్టడి**

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలయాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 21న డీఈఓ కార్యాలయాన్ని వందలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయినకిరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాగాని రవి తెలిపారు.మంగళవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల అక్రమాలకు అడ్డూఅదుపూ లేకుండాపోయిందన్నారు.డీఈవో అశోక్‌కుమార్, ఏడీ శైలజ కనుసైగలలోనే శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈనెల 8వ తేదీన శ్రీ చైతన్య పాఠశాలలో, ఇతర ప్రయివేట్ వ్యక్తుల వద్ద శ్రీ చైతన్య పేరుతో ముద్రించబడిన పుస్తకాలను విక్రయించడాన్ని అడ్డుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.వెంటనే స్పందించిన కలెక్టర్ డీఈఓకు పాఠశాలను సీజ్ చేయాలని ఆదేశించగా డీఈఓ, ఏడీలు మాత్రం కనీసం పాఠశాలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, యాకన్న, గోపి, వినోద్ ,రమేష్ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ మాజీ సీఎం వైఎస్ఆర్ పుణ్యమే

నవతెలంగాణ-సూర్యాపేట

ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టింది రాజశేఖర్‌రెడ్డి పుణ్యమేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో జాయిన్ కావడానికి పెద్ద ఎత్తున బయలేరిన సందర్భంగా మంగళవారం స్థానిక తన నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు ఆదరణ వస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని తెలిపారు.రాష్ట్రంలో బీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు గౌరవం లేక అవమానపడ్డారని తెలిపారు.తెలంగాణ ప్రజలు రాష్ట్రం ఏర్పడడానికి దేనికోసమైతే కొట్లాడి తెలంగాణను సాధించారో దానికి పూర్తి విరుద్ధంగా ప్రభుత్వం ఉద్యమకారులను చిన్నచూపు చూస్తుందని తెలిపారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు ఆ తల్లి రుణం తీర్చుకోవడం కోసం కాంగ్రెస్ ఆదరిస్తున్నారని తెలిపారు.జగదీష్‌రెడ్డికి మొన్ననే సవాల్ విసిరామని, రైతులకు 24 గంటల కరెంటు మీరు ఇచ్చినట్టయితే సబ్‌స్టేషన్‌కు వెళ్లి గతేడాది లాక్‌బుక్ చూద్దామన్నారు.24 గంటల కరెంటు ఇచ్చినట్టయితే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.జగదీశ్వ కప్ క్రీడల పేరు మీద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ఇన్ని డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు.రూ.లక్ష రుణమాఫీ ప్రజలకిచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో శెనగాని రాంబాబుగౌడ్, నేరెళ్ల మధుగౌడ్, రాచకొండ దేవయ్య, గోపగాని గిరిగౌడ్, చౌదరి, గోవర్ధన్, వెంకన్న, సురేష్, రాము, పిడమర్తి కల్యాణ్, రవి, సైదులు ఉన్నారు.

పోటీకి సిద్ధం...జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు.దామరచర్ల మండలంలోని వాడపల్లి శివాలయంలో మంగళవారం మహ రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో సర్వే నిర్వహించిందన్నారు. ఆ సర్వే ఆధారంగా రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దఎత్తున అవినీతి ,అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దామచర్ల మండలం వీర్లపాలెం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు ఇచ్చిన అనేక హామీలను విస్మరించిందని చెప్పారు. వ్యవసాయానికి సక్రమంగా కరెంటు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్,నాయకులు



చిరుమర్తి కృష్ణయ్య, పొదిలె శ్రీనివాస్, రాజా,రమేష్‌యాదవ్, మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్వీ.సత్యనారాయణ, సలీం, కాంతారెడ్డి పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-హాలియా

గ్రామపంచాయతీ కార్మికులకు చాలెడు జీతం ఇచ్చి బారెడు కష్టం చేయించుకుంటున్నారని,తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి అసెంబ్లీలో చర్చించి కనీస వేతనం అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కు మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ద్వారా వస్తువుల కనుగుణంగా వేతనాలు లేక పంచాయతీ కార్మికులు పస్తులతో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని,అందరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంకల్పించాలని కోరారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మూడేండ్ల సర్వీస్ ఉన్న కార్మికులందర్ని రెగ్యులర్ చేయాలని, 51 జీవోను సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేపీసీ జిల్లా కన్వీనర్ పోలె సాంబయ్య, జీపీ నాయకులు ప్రభాకర్, సర్వయ్య, ఆంజనేయులు, రమేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పనులలో వేగం పెంచాలి: కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకేంద్రంలో ఈ నెల 24న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభం ప్రభుత్వ కార్యాలయాల పనులలో వేగం పెంచి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదేశించారు.మంగళవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, పోలీస్ కార్యాలయం, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సమీకృతా మార్కెట్‌లను అదనపుకలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా వైద్య కళాశాలను సుందరంగా తీర్చిదిద్దాలని, కళాశాల ఆవరణలో పూలమొక్కలను ఏర్పాటు చేయాలని సూచించారు. వెజిటేరియన్ మార్కెట్ నందు ఆకుకూరలు, కాయగూరలు పైన పెట్టుకొని అమ్ముకునే విధంగా ఏర్పాటు చేస్తున్న స్టాండ్లను కలెక్టర్లు పరిశీలించారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో సరికొత్త మొక్కలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డిని ఆదేశించారు. అనంతరం సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ,డిటిఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఆర్డీవో కార్యాలయంలో సెక్షన్ల వారిగా ఉన్న గదులను పరిశీలించారు.సిబ్బంది వివరాలను కార్యాలయ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయం ఫర్నిచర్, ఫైల్స్, బిల్లులను ఒక క్రమపద్ధతిలో నూతన కలెక్టరేట్ కార్యక్రమంలో మార్చుకోవాలని డీటీఓ రవికుమార్‌కు సూచించారు.ఆయన వెంట సంబంధిత శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమణలో గ్రామకంఠం భూములు?

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ కంఠం భూమి సర్వేనెంబర్ 1801 ఎదురుగా ఉన్న భూమి సుమారుగా ఒక ఎకరం 26 కుంటల భూమిని గ్రామానికి చెందిన కొంతమంది అక్రమంగా ఆక్రమించాలని చూస్తున్నారని సీపీఐ నాయకులు విమర్శించారు.ఈ భూమిని గ్రామంలోని నిరుపేదలకు ఇండ్లస్థలాలుగా కేటాయించాలని కోరుతూ ఎంపీడీఓ ఈదయ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకోటయ్య,వెంకటయ్య, రెమిడాల రాజు, వి.లింగయ్య, ఆర్.అంజిరెడ్డి,ఆర్.రాంరెడ్డి, ఎం.సైదులు పాల్గొన్నారు.

పక్షవాతంతో పోరాడుతున్న యువకునికి సహాయం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని రోటిగడ్డతండా గ్రామానికి చెందిన నేనావత్ అశోక్ నాలుగేండ్ల నుంచి పక్షవాతానికి గురయ్యారు.ఈవిషయాన్ని బీజేపీ ఎస్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ నేనావత్ సుమన్‌నాయక్,కేతావత్ లాలూనాయక్ దృష్టికి తీసుకెళ్లగా వారు చలించిపోయి వెంటనే స్పందించి మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి బాధితుడి ఇంటికెళ్ళి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, కుర్మపల్లి సర్పంచ్ బొడ్డుశ్రీను, ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత, బీజేపీ సీనియర్ నాయకులు దావా శ్రీనివాస్, ముడిగె వెంకటయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ జంగయ్యగౌడ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్‌నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వనం శేషు, స్థానిక బూత్ అధ్యక్షులు వంశీ, సాయిబాబా, మహేందర్, రవి, శ్రీకాంత్, నవీన్, గిరి, సేవా, హనుమ, స్థానిక ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిలో పాల్గొన్న మండల నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.రైతు ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ఎక్కడ జరిగిందని, రైతు పండించే పంటకు మద్దతు ధర ఎక్కడ లభించిందని వారన్నారు.మంగళవారం చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామంలో 200 మంది బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బాలు నాయక్ ప్రతి ఒక్క కార్యకర్తకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏ ఒక్క కార్యకర్త ధైర్యపడద్దని ప్రతి కార్యకర్త ఒక సైనికులాగా పనిచేసి ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టాలని వారికి సూచించారు. రానున్న అసెంబ్లీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కురుమపల్లి గ్రామంలో కట్ట మహేష్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, దొంతంసంజీవరెడ్డి చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,డీసీసీ కార్యదర్శి ఎరుకల వెంకటయ్యగౌడ్,వైస్ఎంపీపీ యాదిగౌడ్, గడ్డం పురుషోత్తంరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు లింగంపల్లి వెంకటయ్య, జ్వాలానర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరాజ్‌ఖాన్, మాధవరెడ్డి, వెంకటేశ్వర్‌రావు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కాసారపు శ్రీనివాస్,గుండ్లపల్లి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నల్ల సుధాకర్‌రెడ్డి,మునుకుంట్ల శేఖర్ గౌడ్ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ హరినాయక్ మాజీ ఎంపీపీ రవినాయక్ పాల్గొన్నారు.

తాడూరి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపిన కుమ్మర్లు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో దేవరకొండ నియోజకవర్గ కుమ్మర్ల సంఘం భవన నిర్మాణం కోసం పట్టణంలో ఎకరం భూమి ఏర్పాటు చేయించిన మాజీ ఎంపీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్‌కు దేవరకొండ నియోజకవర్గసంఘం నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం నందు కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో కుమ్మర్ల సంఘం భవన నిర్మాణం కోసం ఎకరం భూమిని ఏర్పాటు చేయించడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమార సంగం యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, తోటపల్లి కిరణ్, సంఘం పెద్దలు నీలకంఠం రాములు, మాడుగుల యాదగిరి,ఎల్లయ్య ,గణపురం వెంకటయ్య, బొడ్డుపల్లి మల్లేష్, బొడ్డుపల్లి శంకర్, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి పరమేష్, ఎం.జంగయ్య, దామోదర్, రాంబాబు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

న్యాయంగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గం ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మిర్యాలగూడలో ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన రోజు నిరవధిక దీక్ష 13వ రోజు మంగళవారం కొనసాగింది.సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్నారని, వీరి న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు పంపుఆపరేటర్లు,కారోబార్లు ఎలక్ట్రిషియన్లు, బిల్ కలెక్టర్లు వంటి గ్రామ పంచాయతీ సిబ్బంది కరోన వంటి క్లిష్ట పరిస్థితులలోకూడా తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు.గ్రామీణ ప్రజల జీవన విధానంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు.వేతనాల పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో నెంబర్ 60 ప్రకారంగా గ్రామపంచాయతీ సిబ్బందికి 19వేల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం కేవలం రూ. 8500 మాత్రమే ఇస్తున్న దుస్థితి ఉందన్నారన్నారు.ఈ అరకొర వేతనం సరిపోక రోజువారీగా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచకపోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు, సరైన భోజనం చేయలేకపోతున్నారని, వేతనాలు పెంచకుండా పని భారం పెంచడానికి జీవో నెంబర్ 51ను రూపొందించి ఒకే కార్మికుడు అనేక పనులు చేయాలనే మల్టిపర్పస్ విధానాన్ని తెచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, మండల కన్వీనర్ చిలకల వెంకన్న, రాష్ట్ర మైనారిటీ నాయకులు నసీరుద్దీన్ బాబా,రాష్ట్ర దళిత అధికార ప్రతినిధి నూకపంగు కాశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్,నాయకులు మచ్చా సైదులు, రావిరాల నాగేందర్, పోట్ల శంకర్రావు, చవల వెంకటేశ్వర్లు, ఏచూరి అనంతరాములు, గర్రాస్ ప్రభాకర్, రమేష్ నాయక్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



పాల గోపాల్‌కు నివాళులు

నవతెలంగాణ -చిట్యాల టౌన్

కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు పాల శివ తండ్రి పాల గోపాల్ మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ సందర్శించి వారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దహనసంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహమాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , సిసబోయిన కృష్ణయ్య , ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జంపాల వెంకన్న , బొడ శ్రీను , జిట్ట చిన్న స్వామి , శ్రీనాథ్ , లింగస్వామి , గణేష్ , కుమార్ , శంకర్ , నాగరాజు , శ్రీను , రాజేష్ , రాజు , నరేష్ , కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కాంతి లాబరేటరీ పనులను వెంటనే నిలిపివేయాలి

నవతెలంగాణ -చందూర్

కాంతి లబొరేటరీస్ నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ .వెల్మకన్నే గ్రామంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చలమల్ల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం, అసరా ఫౌండేషన్ అధ్యక్షులు బోల్ల శివశంకర్ మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం పుకార్లను సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని అధికార పార్టీలో ఉన్నప్పటికీ ధర్నా నిరసన కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండి పనిచేస్తున్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు. ఏదేమైనా ఫార్మా కంపెనీని తరిమికొట్టే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గట్టుపల గ్రామ సర్పంచ్ కుమారి రోజా గారు పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్ వెల్మకన్నే ఎంపిటిసి చాపల మారయ్య మాజీ ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి దుర్గయ్య సిపిఐ సిపిఎం మండల కార్యదర్శి రమేష్, కర్నాటి మల్లేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్తయ్య జర్నలిస్ట్ భీమ గాని మహేష్ నాయకులు భీమ గాని మల్లేశం యాదగిరి రెడ్డి రావుల రవి పెటియాల అంజయ్య బీమనపల్లి సత్తయ్య, నూర్ మహమ్మద్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేయలేదు

నవతెలంగాణ-దామరచర్ల

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి కాంగ్రెస్ నుంచి ఎవర్ని అభ్యర్థిగా ఎంపిక చేయలేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కే.శంకర్‌నాయక్ స్పష్టం చేశారు.దామరచర్ల మండలం వాడపల్లిలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక జరిగిందంటూ కొందరు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు.ఇందులో వాస్తవం లేదని చెప్పారు.కొందరు టికెట్ తమదే అంటూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇది సరికాదన్నారు.మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ఖాయమని చెప్పారు.ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నట్టు తెలిపారు.మిర్యాలగూడలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించడం ఖాయమని జోస్యం చెప్పారు.మిర్యాలగూడ కాంగ్రెస్ టిక్కెట్ ఎవరికి ఇచ్చినా అందరం కలిసి పనిచేసి గెలిపించుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.శ్రీనివాస్,దామరచర్ల మండలఅధ్యక్షుడు శ్రీనివాస్,ఎల్‌వీ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఓపెన్ అడ్మిషన్లు


- ఒకే ఏడాదిలో ఇంటర్ పూర్తి

త్రిపురారం : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS) ఆధ్వర్యంలో కనీస అర్హత ఉన్న వారు పదవ తరగతి, టెన్త్ పాసైన వారు ఓపెన్ ఇంటర్ ఒకే ఏడాదిలో పూర్తి చేసే అవకాశం కల్పిస్తుందని ఓపెన్ స్కూల్ చెన్నైపాలెం ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ లావురి వెంకన్ననాయక్, సహాయ కో ఆర్డినేటర్ మాలోత్ దశరథనాయక్ మంగళవారం తెలిపారు.అర్హత,అవకాశం వున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందన్నారు.ఈనెల 10వ తేదీ నుండి అడ్మిషన్ల జరుగుతున్నాయని తెలిపారు.పదో తరగతి అడ్మిషన్లు కోసం రికార్డ్ షీటు, కులధృవీకరణపత్రం, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు ఇవ్వాలని పేర్కొన్నారు.ఇంటర్ అడ్మిషన్లు కోసం టెన్త్‌పాస్ మెమో, టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, ఫొటోస్ అందించాలని కోరారు.వివరాలకు 9849573645 సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

నవతెలంగాణ-త్రిపురారం

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బొందపెట్టాలని,చిత్తుచిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని నీలాయగూడెంలో రైతువేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు.బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24గంటల విద్యుత్‌పై మాట్లాడిన మాటలకు నిరసనగా నీలాయిగూడెం, త్రిపురారం, దుగ్గేపల్లి రైతు వేదికల్లో రైతులతో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ చైర్మెన్ రాంచందర్‌నాయక్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మర్ల చంద్రారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు, సభ్యులు,సర్పంచులు, బీఆర్ఎస్ అధ్యక్షులు, నరేందర్, మాదధనలక్ష్మి, వెంకటాచారి,రైతులు వేముల సైదులు, కుందేనపల్లి జానకిరాములు, భిక్షం, మన్నెం యాదయ్య పాల్గొన్నారు.



సమ్మెలో ఉన్న పంచాయతీ సిబ్బంది స్థానంలో తాత్కాలిక నియామకాలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీలలో ఉన్న రక్షిత మంచినీటి పథకం, మిషన్ భగీరథ ఓవర్‌హెడ్ ట్యాంకుల సమీపంలో నీరు వృథా కాకుండా సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ చట్టం సిబ్బంది సమావేశంలో ఆమె మాట్లాడారు.ట్యాంకులు నిండి బురదగుంతలుగా మారకుండా, గుంతల్లో దోమలు పెరగకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ హరితహారం కింద మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని, తగు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్స్, సిబ్బంది సమ్మె, ధర్నాలో ఉన్నవాళ్ల స్థానంలోలో కొత్త వారిని తీసుకొని గ్రామపంచాయతీ అభివృద్ధి, పారిశుధ్యానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కర్నాకర్‌రావు, టీఏలు సౌజన్య, రాజేశ్వరి, పురుషోత్తం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుకునేవారికి చేయూతనివ్వడమే లక్ష్యం

నవతెలంగాణ-నిడమనూరు

చదువుకునే వారికి చేయూతనివ్వడమే కేసీఆర్ ఫౌండేషన్ లక్ష్యమని చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ఊట్కూరు జిల్లా పరిషత్ పాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కేసీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమన్నారు.దేశ ప్రగతిలో సమాన అవకాశాలు అందిపుచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం కూడకట్టుకోవడానికి చదువు ఎంతో ఉపకరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శంకరయ్య,ఉపాధ్యాయులు ఎన్.నర్సింహ, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాములూరి నర్సింహచారి, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గద్దంరవికుమార్ అరుణ్ ప్రసాద్ ఫైజాల్ సాయిరోహిత్, అరుణ్ పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులుగా దోమల వెంకన్న

నవతెలంగాణ-మర్రిగూడ

టీడీపీ మర్రిగూడ మండలఅధ్యక్షులుగా దోమల వెంకన్న రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం సాయంత్రం మర్రిగూడ మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు.ఆయనకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన జక్కలిఐలయ్యయాదవ్, మిగతా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యక్షులుగా వంగాల సత్యనారాయణ రెడ్డి,గొల్లపూడి చిన్న ప్రధాన కార్యదర్శిగా పుప్పాల యాదయ్య నియమితులయ్యారు

'బీఆర్ఎస్‌ను పొలిమేర దాటి కొట్టాలి'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పొలిమేర దాటి కొట్టాల్సింది కాంగ్రెస్‌ను కాదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్‌ను పొలిమేర దాటి కొట్టాలని టీపీసీసీ సభ్యులు,పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాలవేణుధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ కాంగ్రెస్‌ను పొలిమర దాటి కొట్టాలనడం బాధాకరమన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ నాయకుల ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా అనడం సరికాదన్నారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు శవ్వ యాదమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు పంది రుద్రమ్మ శ్రీను, గడ్డం శ్రీరాములు, ఇస్లావత్ రాకేష్ నాయక్, కొర్ర లచ్చీరాంనాయక్, కొర్రా నాగరాజు, శంకర్ గౌడ్, భాస్కర్, శవ్వ వెంకటయ్య, శేఖర్,అభిషేక్,వెంకన్న, శ్రీధర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

వాడపల్లిలో మహా రుద్రాభిషేకం చేసిన రఘువీర్‌రెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

దామచర్ల మండలం వాడపల్లిలోని శివాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి మంగళవారం మహారుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, దామచర్ల మండలఅధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు ఎల్‌వీ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన వారికి ఫౌండేషన్ చేయూత

రూ.35 వేలను ఆర్థికసాయంగా అందజేసిన పాండురంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలోని పర్వేదుల గ్రామంలో మంగళవారం ఏడుగురి నిరుపేద కుటుంబాలకు రూ. 5వేలు చొప్పున ఆర్థికసాయం చేశారు.ఆయన గ్రామాల్లోని వారికి ఇంటికి వెళ్ళివారి స్థితి గతులను తెలుసుకొని వారికి ఆసరాగా నిలిచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.మున్ముందు కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడ్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు పర్వేదుల సర్పంచ్ దండా మనోహర్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్‌రెడ్డి, జ్యోతి, రామకృష్ణనాయక్, చింతపల్లి సర్పంచ్ ప్రభావతి సంజీవ రెడ్డి, ఉపసర్పంచులు ప్రదీప్‌రెడ్డి,బాలునాయక్, బాణవత్ శ్రీనునాయక్,శివానందరెడ్డి,ప్రసాద్, కోటేష్, రమేష్‌చారి, లింగస్వామి, శ్రీనాథ్, ముస్తఫా, వెంకన్న, గంగయ్య, కరీం, భవాని రెస్టారెంట్ సైదాచారి, ఫౌండేషన్ సభ్యులు తదితరులున్నారు.